ఏఐసీసీ విచార్ విభాగ్ జాతీయ కోఆర్డినేటర్‌గా ఎమ్మెల్యే కాంతరావ్



నవతెలంగాణ-బిచ్కుంద

ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ విచార్ విభాగ్ చైర్ పర్సన్ డాక్టర్ గిరిజావ్యాస్ ఉత్తర్వుల మేరకు జుక్కల్ శాసనసభ్యులు తోటలక్ష్మీకాంతారావు ను ఏఐసిసి విచార్ విభాగ్ జాతీయ కోఆర్డినేటర్ గా నియమించినట్లు జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా పిసిసి డెలిగేట్ విట్టల్ రెడ్డి, జుక్కల్ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మున్నూరు నాగనాథ్, డీసీసీబీ మాజీ డైరెక్టర్ వెంకట్ రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ మల్లికార్జునప్ప, మాజీ జెడ్పిటిసి కమల్ కిషోర్, పార్టీ మండల అధ్యక్షులు ధర్పల్లి గంగాధర్, సర్పంచ్ అస్పత్ వార్ వినోద్ నూతనంగా గెలుపొందిన జుక్కల్ శాసనసభ్యులు తోటలక్ష్మీకాంతారావుకు జాతీయస్థాయిలో గుర్తింపు ఇచ్చినందుకు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులకు ధన్యవాదాలు తెలుపుతూ వారు హర్షం వ్యక్తం చేశారు.

కిలోన్నర బంగారం చోరీ..?



నవతెలంగాణ-ఆర్మూర్

ఆర్మూర్ పట్టణంలో కిలోన్నర బంగారం చోరీ ఘటన శుక్రవారం వెలుగుజూసింది. వివరాల్లోకి వెళ్తే.. పట్టణ కేంద్రంలోని డాక్టర్ పవర్ ఈశ్వర్ చంద్ర నిజామాబాద్ కో-ఆపరేటివ్ బ్యాంకు నుండి తన బంగారం తీసుకొని కారులో వచ్చాడు. మహాలక్ష్మి కాలనీలోని మహాలక్ష్మి మందిరంలో పూజలు చేయడానికి వెళ్లి తిరిగి వచ్చేసరికి కారులో ఉన్న కిలోన్నర బంగారం కనిపించడం లేదని బాధితులు వాపోయారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వివాహ శుభకార్యాలు ఉన్నందున తమకు సంబంధించిన బంగారాన్ని బ్యాంకు నుండి తీసుకువచ్చారా లేక సదరు బాధితులు వడ్డీ వ్యాపారానికి సంబంధించిన బంగారం బ్యాంకు నుండి విడిపించుకుని తీసుకువచ్చార అని తెలియాల్సి ఉంది. ఈ నేపథ్యంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఘటన స్థలాన్ని అడిషనల్ డీసీపీ జయరాం సందర్శించారు. ఇంత పెద్ద మొత్తంలో బంగారం చోరీ అవ్వడం స్థానికంగా కలకలం రేపింది.

ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం

- ఎంపీల సస్పెన్షన్ అనైతికం
- ప్రజలకు ఇండియా కూటమి పిలుపు
- పార్లమెంట్‌లో ఎంపీల సస్పెన్షన్‌పై నిరసన



నిజామాబాద్‌లో నినాదాలు చేస్తున్న 'ఇండియా' కూటమి నాయకులు



కామారెడ్డిలో నినాదాలు చేస్తున్న వామపక్ష నాయకులు

నవతెలంగాణ-విలేకరులబృందం

శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో ప్రజా సమస్యలను చర్చకు తెచ్చి మాట్లాడు తున్న టువంటి ఎంపీలను సస్పెన్షన్ చేయడం అనైతికమని, దేశంలో ప్రజాస్వామ్య వాదాన్ని రక్షించడానికి ప్రజాస్వామ్య వాదులు పోరాటాలకు సిద్ధం కావాలని ఇండియా కూటమి పిలుపునిచ్చింది. పార్లమెంట్‌లో భద్రతా వైఫల్యాలపై ప్రశ్నించినందుకు ఏకంగా 146 మంది ఎంపీలను సస్పెండ్ చేయడం పట్ల ఇండియా కూటమి పిలుపు మేరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నాయకులు శుక్రవారం పలు చోట్ల నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.

నిజామాబాద్‌సిటీ : పార్లమెంట్‌లో 146 మంది ఎంపీల సస్పెన్షన్ నిరసిస్తూ ఇండియా కూటమి ఆధ్వర్యంలో ధర్నాచౌక్‌లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాహిర్ బిన్ హుందాన్, సీపీఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు, సీపీఐ ఎంఎల్ ప్రజాపంథ జిల్లా నాయకులు ఎం సుధాకర్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు భూమయ్య మాట్లాడారు. శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో ప్రజాసమస్యలను చర్చకు తెచ్చి మాట్లాడుతున్న టువంటి ఎంపీలను సస్పెన్షన్ చేయడం అనైతికమని, డిసెంబర్ 13 నాటి భద్రతా వైఫల్యంపై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా పార్లమెంటు వచ్చి మాట్లాడాలని విపక్షాలు అడిగినందుకు మొత్తం 146 మంది ఎంపీలను సస్పెండ్ చేయడం సరైన నిర్ణయం కాదని అన్నారు. ఇప్పటికైనా దేశంలో పాలన చేస్తున్నటువంటి బిజెపి ప్రజలకు రైతాంగానికి, కార్మిక వర్గానికి, విద్యార్థి, నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఇండియా కూటమిగా డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నగర అధ్యక్షులు కేశవేణు, సిపిఐ జిల్లా నాయకులు వై.ఓమయ్య, రాజన్న, రాజేశ్వర్, రంజిత్, బీ రఘురాం, సిపిఎం నాయకులు సుజాత, పెద్ది సూరి న్యూ డెమోక్రసీ నాయకులు శివ కుమార్, ప్రజాపంతా నాయకులు గణేష్ మరియు అంజలి, ఇమ్రాన్ అలీ, హనుమాన్లు, రాధా కుమార్, అమర్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య వాదులు పోరాటాలకు సిద్ధం కావాలి

కామారెడ్డి : దేశంలో ప్రజాస్వామ్య వాదాన్ని రక్షించడానికి ప్రజాస్వామ్య వాదులు పోరాటాలకు సిద్ధం కావాలని వామపక్ష నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో సీపీఐ, సీపీఐ(ఎం), సిపిఐఎంఎల్, ఎంసిపిఐ పార్టీల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు నిలబడి నిరసన తెలపారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకట్ గౌడ్ మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని కోరుతూ దేశవ్యాప్తంగా వామపక్ష పార్టీల పిలుపులో భాగంగా నిరసన వ్యక్తం చేస్తున్నామని, మొన్న జరిగిన పార్లమెంటులో అప్రజాస్వామికంగా ఎంపీలను సస్పెండ్ చేసిన కేంద్ర బిజెపి ప్రభుత్వం చర్యలను ఖండించారు. పార్లమెంటులో కొందరు పొగ బాంబు వదిలి అరాచకం సృష్టిస్తే అదే ఘటనపై సమగ్ర విచారణ జరపాలని వారిపై చర్యలు తీసుకోవాలని, దోషులను కఠినంగా శిక్షించాలని దేశభద్రతను కాపాడాలని, ప్రతిపక్ష పార్టీల ఎంపీలు కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని నిలదీస్తే ప్రతిపక్షల నోరు నొక్కేందుకు బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తూ 146 మంది ఎంపీలను సస్పెండ్ చేసిందని తెలిపారు. కేవలం ప్రజాస్వామ్య విలువలను ప్రశ్నించినందుకే దేశంలో ఎంపీలను సస్పెండ్ చేయడం సిగ్గుమాలిన చర్య అని పేర్కొన్నారు. దేశ చరిత్రలో ఎన్నడు లేని విధంగా పార్లమెంట్‌లో నిరంకుశంగా బిజెపి ప్రభుత్వం వ్యవహరించిందని, దీన్ని వ్యతిరేకిస్తూ బిజెపి ప్రభుత్వంపై పోరాటాల సిద్దంగా కావాలని పిలుపునిచ్చారు. ప్రజాతంత్రవాదులు ప్రజాస్వామ్య శక్తులు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దశరథ్, సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి ప్రకాష్, ఎం సిపిఐ జిల్లా కార్యదర్శి జబ్బర్, సీపీఐ(ఎం) జిల్లా కోర్ కమిటీ సభ్యులు మోతిరాం నాయక్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యమెవరికో..?

- పదవుల కోసం ఎదురుచూస్తున్న నాయకులు

నవతెలంగాణ-కామారెడ్డి

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత.. నామినేటెడ్ పోస్టులపై స్థానికంగా సర్వత్ర ఆసక్తి నెలకొంది. ఇన్ని రోజులు పార్టీని నమ్ముకొని పని చేసిన వారికి గుర్తింపునిచ్చి ప్రాధాన్యత కల్పిస్తారో.. లేకుంటే పైరవీలు చేసిన వారికి పగ్గాలు అప్పగిస్తారా అని ఎదరుచూస్తున్నారు.

కామారెడ్డి నియోజకవర్గంలో అధికార పార్టీ నాయకుడు ఎమ్మెల్యేగా గెలవకున్నా అధికారంలో కాంగ్రెస్ పార్టీ పార్టీ ఉండడంతో స్థానికంగా ఉండే ఆ పార్టీ నాయకులు నామినేటెడ్ పదవులపై ఆశలు పెంచుకున్నారు. ప్రభుత్వ నిర్ణయంపై ఆ పదవులు వరించే అవకాశం ఉంది. పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా ఆ పార్టీ కోసమే పని చేసే నాయకులు నియోజకవర్గంలో చాలా మంది ఉన్నారు. ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ పార్టీ ఓడిపోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని భావించిన కొందరు నేతలు ముందస్తుగానే కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారు. వారు గతంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల అయినప్పటికీ ఇప్పుడు వారికి ఏ మేరకు ప్రాధాన్యత ఇస్తారనేది నామినేటెడ్ పోస్టులు ప్రకటించిన తర్వాత గాని తెలియదు. బీఆర్ఎస్ పార్టీ హయాంలో కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఎంత ఒత్తిడి తెచ్చిన పార్టీలోకి మారకుండా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగిన నాయకులు సైతం ఉన్నారు.

గత ప్రభుత్వం చేసిన పొరపాటు ఈ ప్రభుత్వం చేస్తుందా ?

గత ప్రభుత్వం నామినేటెడ్ పోస్టులను వారికి నచ్చిన వారికి ఇచ్చారు తప్ప పార్టీ కోసం పనిచేసిన వారిని పక్కన పెట్టారనే ఆరోపణలు గతంలో వ్యక్తమయ్యాయి. అలాంటి పరిస్థితి కాంగ్రెస్ పార్టీలో కొనసాగితే ముందు పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని స్థానిక నాయకులు పేర్కొంటున్నారు.

ప్రస్తుతం జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాత్రనకా పగలనకా ప్రచారం చేసిన వారు కొందరు ఉన్నారు. ఆ మేరకు ఆయా మండలాల్లో ఓట్లు సైతం పడ్డాయి. ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డి కామారెడ్డి జిల్లా కేంద్రంలోనే ఉండి ప్రచారం కొనసాగించారు. ఆయన వెన్నంటి ఉండి కొంతమంది రాత్రి అనక పగలనక ఆయనతోటి ప్రచారంలో పాల్గొన్నవారు. రాష్ట్రస్థాయిలో కార్పొరేషన్, డైరెక్టర్ పోస్టులు చాలానే ఉన్నాయి. అవి కామారెడ్డి నియోజకవర్గంలోని ఎంతమంది కాంగ్రెస్ నాయకులను వరిస్తాయో వేచి చూడాలి. కామారెడ్డి నియోజకవర్గ స్థాయిలో కామారెడ్డి భిక్కనూర్ ఎల్లారెడ్డి సదాశివ నగర్ బాన్సువాడ మద్నూర్ పిట్లం తదితర చోట్ల మార్కెట్ కమిటీలు ఉన్నాయి. వీటితోపాటు నియోజకవర్గంలోని వివిధ ఆలయాల పాలకవర్గాల చైర్మన్ పోస్టులు చాలానే ఉన్నాయి. వీటికి చైర్మన్ లను డైరెక్టర్లను నియమించే సమయంలో ఎలాంటి వారికి ఇస్తారో, ఎన్నికల్లో పని చేసిన గుర్తించి పదవులను ఇస్తారో, పైరవీలకు పెద్దపీట వేస్తారు అని ఆ పార్టీ నాయకులు చూస్తున్నారు.

హోవర్డ్‌లో గణిత దినోత్సవం



గణిత ప్రదర్శనలు పరిశీలిస్తున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు



నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని రోటరీనగర్‌లో గల హోవర్డ్ స్కూల్‌లో శుక్రవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ విద్యార్థులు గణితశాస్త్రానికి సంబంధించిన ప్రాజెక్టులను అలాగే గణిత శాస్త్రంతో కూడిన ఆటలను రూపొందించుకొని వచ్చి ఆకట్టుకున్నట్టు హెచ్ఎం శ్రీనివాసరావు తెలిపారు. పాఠశాల స్థాపించిన నాటి నుండి ప్రతి సబ్జెక్టుని ముఖ్యమైనదిగా భావించి ఇలాంటి సెమినార్లను, ఎగ్జిబిషన్లను ఏర్పాటు చేస్తూ విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని ,ప్రతిభ వెలికి తీయడంలో హెూవార్డ్ సంస్థ ఎల్లప్పుడూ విద్యార్థులకు ప్రోత్సహిస్తూ ఉంటుందని తెలిపారు.

మన రోజువారి మొదట నిద్రలేచినప్పటి నుండి పడుకునే వరకు గణిత శాస్త్ర అంశాలతో అనేక రకాల పనులు ముడిపడి ఉంటాయని సంస్థల కరస్పాండెంట్ టివిఆర్ మూర్తి, ప్రిన్సిపల్ డాక్టర్ టి ఎస్ శశికళ అన్నారు. తదనంతరం విద్యార్థులు ప్రదర్శించిన గణిత శాస్త్ర ఆటలు అలాగే ప్రాజెక్టులు చూపరులను చాలా ఆకట్టుకుంది. ఇంతే కాకుండా విద్యార్థులు గణితశాస్త్ర పాటలతో కూడిన నృత్యాలు అలరించాయ. కార్యక్రమంలో విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బస్టాండ్‌లో జనజాతర

- కిక్కిరిస్తున్న బస్సులు



వర్ని బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ

నవతెలంగాణ-వర్ని

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకంతో బస్టాండ్‌లు జన జాతరను తలపిస్తున్నాయి. ప్రతి బస్సు ప్రయాణికులతో కిక్కిరిసివెళ్తుంది. వర్ని బస్టాండ్‌లో ప్రతిరోజూ ప్రయాణికులతో కిటకిటలాడుతుంది. గతంలో ఎన్నడూ ఇంత మంది ప్రయాణికులను చూసిన దాఖలాలు లేవని స్థానికులు పేర్కొంటున్నారు. వరుస సెలవుల నేపథ్యంలో రద్దీ మరింత పెరిగే అవకాశం ఉంది. కావున ఆర్టీసీ అధికారులు బస్సుల ట్రిప్పులు పెంచాలని ప్రయాణికులు కోరుతున్నారు.

కొనసాగుతున్న ఉపాధి పనులు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండలంలోని బేగంపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పనులు జరుగుతున్నాయని ఫీల్డ్ అసిస్టెంట్ వీరయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్టీ ఎస్సీ భూముల, లెవలింగ్, చదును, రాళ్ల తొలగింపు మొదలగు పనులు చేపడుతున్నామని తెలిపారు. రోజువారి కూలీలు 30నుంచి 40 మంది హాజరవుతున్నారని ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పనులు చేస్తున్నారని తెలిపారు. రోజువారీ కూలీ 150 నుంచి 200 వచ్చే విధంగా పనులు చేస్తున్నారని వెల్లడించారు.

'పది'లో మెరుగైన ఫలితాలు సాధించాలి

- విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలి
- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

పదవ తరగతి వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా విద్యార్థులను అన్ని విధాలుగా సన్నద్ధం చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఉద్బోధించారు. ప్రతి విద్యార్థికి అర్థమయ్యే రీతిలో, వారు ఆకళింపు చేసుకునేలా నాణ్యమైన బోధన అందించాలని అన్నారు. పదవ తరగతి పరీక్షల సన్నద్ధత, ఉన్నతి లక్ష్య, తదితర అంశాలపై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం ఎంఈఓలు, కాంప్లెక్స్ హెచ్.ఎంలు, మండల నోడల్ అధికారులతో నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. టెన్త్ విద్యార్థులు తమ సామర్థ్యాలను మెరుగుపర్చుకునేలా ప్రతి విద్యార్థి వారీగా చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. ఫలితాలలో జిల్లాను ముందంజలో నిలుపాలన్నారు. ఆయా సబ్జెక్టులలో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తిస్తూ, అలాంటి వారిపట్ల ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. ముఖ్యంగా ఆంగ్లం, గణితం, సామాన్య శాస్త్రం సబ్జెక్టులలో విద్యార్థుల సామర్థ్యాలను గమనిస్తూ, ప్రతిఒక్కరు వార్షిక పరీక్షలను సమర్థవంతంగా ఎదుర్కొని అత్యుత్తమ మార్కులు సాధించేలా ఉపాధ్యాయులు చొరవ చూపాలని, ఈ మేరకు ఎం.ఈ.ఓలు, పాఠశాల ప్రధానోపాధ్యా యులు గట్టి పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ హితవు పలికారు. వార్షిక పరీక్షలకు మరో మూడు నెలల వ్యవధి మాత్రమే మిగిలి ఉన్నందున ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూ నాణ్యమైన విద్యను బోధించేలా చొరవ చూపాలన్నారు. విద్యార్థుల కాపీయింగ్ వంటి వాటిపై ఆధారపడకుండా, తమ స్వశక్తితో పరీక్షలు రాసి ఉత్తమ మార్కులు సాధించేలా వారిని సన్నద్ధం చేయాలన్నారు. విద్యార్థుల్లో సామర్థ్యాలను పెంపొందిస్తే, వారు ఉన్నత విద్యను అభ్యసించేందుకు దోహదపడుతుందన్నారు. కాగా, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారం కలుషితం కాకుండా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని, నిర్దేశిత మెనూ ప్రకారంగా పోషక విలువలు, నాణ్యతతో కూడిన ఆహారం అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏ ఒక్క పాఠశాలలోనూ మధ్యాహ్న భోజనం కలుషితమై విద్యార్థుల అస్వస్థతకు గురైన సంఘటనలు చోటుచేసుకోకుండా ఈ పథకాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని హితవు పలికారు. పాఠశాలల్లో నీటి వసతి, విద్యుత్ వంటి వసతులు కొరవడితే, వెంటనే తమ దృష్టికి తెస్తే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఎన్.వీ.దుర్గాప్రసాద్, జీసీడీఓ వనిత, ఏ.సీ.ఈ విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ఖర్చుల లెక్కలు ఇవ్వండి

- ఈనెల 29 వరకు ఎక్స్‌పెండీచర్ అబ్జర్వర్‌కు అందజేయాలి
- అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచన





సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

నవతెలంగాణ-కామారెడ్డి

సాధారణ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు అందరూ ఖర్చుల వివరాలను డిసెంబర్ 29న ఎక్స్‌పెండీచర్ అబ్జర్వర్‌కు అందజేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శుక్రవారం సాధారణ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు, ఏజెంట్లు సమర్పించవలసిన ఖర్చుల వివరాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. షెడ్యూల్లో ఒకటి నుంచి 11 లోపు పేర్కొన్న ఖర్చుల వివరాలు సరిచూసుకొని, సమగ్రంగా తెలియజేయాలని సూచించారు. రిజిస్టర్ ఉపయోగించి రోజువారి ఖర్చుల వివరాలు తెలియజేయాలని కోరారు. అభ్యర్థులు ఖర్చుల వివరాలు గడువులోగా ఇవ్వకపోతే మూడేళ్ల వరకు ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులు అవుతారని తెలిపారు. బ్యానర్స్, పోస్టర్స్, దినపత్రికలు, టీవీ ఛానల్ లో ఇచ్చిన యాడ్స్ వివరాలు, వాటికైనా ఖర్చుల వివరాలు తెలియజేయాలని సూచించారు. ప్రచారం కోసం రాజకీయ పార్టీ నుంచి వచ్చిన డబ్బుల వివరాలు, అభ్యర్థి తాను పెట్టిన ఖర్చు వివరాలు వంద రూపాయల నోటరీ సంతకంతో ఉన్న అఫిడవిట్ ఉంటుందన్నారు. స్టార్ క్యాంపెనర్ సమావేశానికి వచ్చినప్పుడు అభ్యర్థులు ఎంతమంది ఉంటే వారి ఖాతాలో ఖర్చుల వివరాలు సమానంగా రాయవలసి ఉంటుందని పేర్కొన్నారు. లౌడ్ స్పీకర్స్, కటౌట్స్, ఫర్నిచర్‌కు చేసిన ఖర్చుల వివరాలు తెలియజేయాలని సూచించారు. ప్రచారం, ప్రకటనలు, వాహనాల ఖర్చు, ప్రచార సభల ఖర్చుల బిల్లులు చూపించవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు. జనవరి రెండులోగా అభ్యర్థులు బిల్లుల వివరాలు పూర్తిగా అందజేయాలని చెప్పారు. అభ్యర్థుల ఖర్చులు సమర్పించడానికి కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు. సరియైన వివరాలు ఇవ్వని అభ్యర్థులకు ఈసీఐ నోటీసులను ఇస్తుందన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల ఎక్స్పెండిచర్ నోడల్ అధికారి కిషన్, ఎన్నికల విభాగం అధికారి అనిల్ కుమార్ , అధికారులు పాల్గొన్నారు.

నేడు అలీసాగర్ నీటి విడుదల

నవతెలంగాణ-నవీపేట్

మండలంలోని కోస్లి పంప్ హౌస్ వద్ద అలీ సాగర్ నీటిని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి శనివారం నీటిని విడుదల చేస్తున్నట్లు ఇరిగేషన్ ఏ ఈ ప్రణయ్ శుక్రవారం తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కోస్లీ పంప్ హౌస్ వద్ద స్విచ్ ఆన్ చేసి సాగునీటిని విడుదల చేయనున్నట్లు తెలిపారు.

వివాహిత ఆత్మహత్య

నవతెలంగాణ-జుక్కల్

వంతెనపై నుంచి కౌలాస్‌నాళా బ్యాక్ వాటర్‌లో దూకి వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని శక్తినగర్‌లో చోటు చేసుకుంది. శుక్రవారం మృతదేహాన్ని వెలికి తీశారు. ఎస్ఐ సత్యనారాయణ వివరాల ప్రకారం.. శక్తినగర్ గ్రామానికి చెందిన శివాని (20), గుండూర్ గ్రామానికి చెందిన పాండురంగ్‌తో ప్రేమవివాహం జరిగింది. ఆమె ఇటీవల తన తల్లిగారింటికి వచ్చింది. అక్కడి నుండి బంధువుల వివాహానికి వెళ్లివస్తానని భర్తకు చెప్పి వెళ్లాడు. అయితే ఆయన నిరాకరించాడు.భార్యను తన ఇంటికి తీసుకుని వెళ్లేందుకు గురువారం అత్తగారింటికి రాగా భార్యాభర్తల మధ్య కొంత వాగ్వివాదం చోటు చేసుకుంది. తల్లిదండ్రులు కూతురుకు నచ్చజెప్పి భర్తతో పంపారు. గ్రామ సమీపంలో కౌలాస్ నాళా బ్యాక్ వాటర్ వంతెన దాటుతున్న క్రమం లో పాపకు చలి వేస్తున్నదని బైక్ ఆపించింది. అనంతరం క్షణికావేశంలో వంతెన పైనుండి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. గజఈతగాళ్లు శుక్రవారం మృతదేహాన్ని వెలికి తీశారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు.

ఆదాయానికి 'అడ్డదారి'

- చెక్‌పోస్టు నుంచి కాకుండా అడ్డదారి గుండా వెళ్తున్న వాహనాలు
- ఆదాయం కోల్పోతున్న రాష్ట్ర ప్రభుత్వం..



వేరే దారి గుండా వెళ్తున్న లారీలు

నవతెలంగాణ-మద్నూర్

రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి 'అడ్డదారి' తగులుతుంది. చెక్‌పోస్టు గుండా రాష్ట్రంలోకి వచ్చే వాహనాలకు బరువుకు తగ్గట్టు టాక్స్ చెల్లించాల్సి ఉండగా.. చెక్‌పోస్టు కాకుండా మరో అడ్డదారి గుండా లారీలు రాష్ట్రంలోకి ప్రవేశిస్తూ రాష్ట్ర ఆదాయానికి గండికొడుతున్నాయి. దీనికి అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు చూసీచూడనట్టుగా వదిలేస్తున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. తెలంగాణ రాష్ట్రానికి రాష్ట్ర సరిహద్దులోని మద్నూర్ మండలం సలాబత్పూర్ సమీపంలో మహారాష్ట్రకు పూర్తిగా బార్డర్లో అంతర్రాష్ట్ర ఆర్టీవో చెక్‌పోస్టు ఏర్పాటు చేశారు. ఈ చెక్‌పోస్ట్ గుండా వచ్చే వాహనాలకు ఆర్టీవో శాఖ అధికారులు ప్రత్యేకంగా తనిఖీలు చేపట్టి అధిక బరువు తరలించే వాహనాలకు టాక్స్‌ల రూపంలో పన్నులు వసూలు చేస్తే రాష్ట్రానికి ఆదాయం వస్తుంది. అయితే అధిక బరువు గల వాహనాలు అడ్డుదారి గుండా రాత్రింబవళ్లు తేడా లేకుండా తరలివెళ్తుండటంతో ఆర్టీవో శాఖ ద్వారా వచ్చే ఆదాయం పెద్ద ఎత్తున కోల్పోవలసి వస్తుంది. అడ్డుదారి కేరాఫ్ అడ్రస్ మద్నూర్ మండల కేంద్రం నుండి పెద్ద తడుగూరు రహదారి గుండా మహారాష్ట్రలోకి ప్రవేశిస్తున్నాయి. ఇతర రాష్ట్రాల నుండి తెలంగాణ లోకి ఇదే దారి గుండా రావడం అడ్డుదారి గుండా రాకపోకలు జరిపే వాహనాల ద్వారా మన రాష్ట్ర ఆదాయానికి గండి పడుతుంది. ఆర్టీవో శాఖ నిబంధనలు పాటించని వాహనాలు అడ్డుదారుల గుండా తరలి వెళ్తున్నాయి. ఈ అడ్డు దారి అరికట్టకపోతే రోజు వారి ఆదాయానికి భారీ మొత్తంలో గండి పడుతుంది. అడ్డుదారి అరికట్టాలంటే మద్నూర్ మండల కేంద్రంలో తడుగూర్ రోడ్డు వద్ద చెక్‌పోస్టు ఏర్పాటు చేయాలని మండల వాసులు సూచిస్తున్నారు. మన రాష్ట్ర సరిహద్దు గుండా మహారాష్ట్ర బార్డర్ వరకు నాలుగు లైన్ల హైవే రోడ్డు పూర్తి అయినప్పటి నుండి పెద్ద పెద్ద బరువు తీసుకువెళ్లి వాహనాలు అడ్డుదారుల గుండా తరలిస్తున్నారు. ఆర్టీవో చెక్‌పోస్టును తప్పించి పెద్ద తడగూర్ రోడ్డు గుండా తెలంగాణ రాష్ట్రం నుండి మహారాష్ట్రకు అక్కడి నుండి తెలంగాణ ప్రాంతానికి ఈ అడ్డు దారి గుండా రాత్రింబవళ్లు పెద్ద సంఖ్యలో వాహనాలు తరలి వెళ్తున్నాయి. ప్రభుత్వం ఇప్పటికైనా అడ్డు దారి పట్ల ప్రత్యేక దృష్టి సాధించి ఆదాయం కోల్పోయే వాటి పట్ల చెక్పోస్ట్ ఏర్పాటు చేస్తే అడ్డుదారికి అడ్డుకట్ట వేసినట్లు కావడమే కాకుండా రాష్ట్ర ఆదాయం కోల్పోకుండా కాపాడ గలుగుతామని మండల ప్రజల్లో ఆవేదన వ్యక్తం అవుతుంది. అధికారుల కండ్ల ముందర నుండి అడ్డుదారి గుండా తరలి వెళ్లే వాహనాల పట్ల సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోకపోవడం అడ్డుదారి అక్రమ రవాణా దారులకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. అడ్డుదారిని అరికట్టి రాష్ట్రదాయానికి లాభం చేకూరే విధంగా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూరు పట్టణంతో పాటు బస్వాపూర్, పెద్ద మల్లారెడ్డి, మల్లు పల్లి, అయ్యవారిపల్లి, ఇసన్నపల్లి, భాగిర్తి పల్లి గ్రామాలలో నేడు(శనివారం) ఉదయం 11 గంటల నుండి 12:30 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం నెలకొననున్నట్టు ఏఈలు రామలక్ష్మి, సంకీర్త్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ మరమ్మతుల కారణంగా కరెంట్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

బిఎస్‌పికి మహతి రమేశ్ రాజీనామా

నవతెలంగాణ-కంఠేశ్వర్

బీఎస్‌పి పార్టీకి మహతి రమేష్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ గల్ఫ్ కోఆర్డినేటర్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యక్తిగత కారణాల దృష్ట్యా బహుజన్ సమాజ్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గల్ఫ్ కోఆర్డినేటర్ పదవులకు రాజీనామా చేస్తున్నానని పేర్కొన్నారు. ఇన్ని రోజులు తనకు సహకరించిన పార్టీ కార్యకర్తలకు, పార్టీ పదాధికారులకు, నిజామాబాద్ జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదాలి తెలిపారు. తన రాజీనామాకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రిటైర్డ్ ఐపీఎస్ అదేవిధంగా తెలంగాణ జాతీయ కోఆర్డినేటర్ రాజ్యసభ సభ్యులు రాంజీ గౌతమ్‌కు తన రాజీనామా పత్రాన్ని పంపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఖోఖో సెలక్షన్స్ ప్రారంభించిన రిజిస్ట్రార్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలోని క్రీడా మైదానంలో అంతర్ కళాశాలల ఖోఖో విద్యార్థినుల క్రీడలజట్ల ఎంపిక శుక్రవారం నిర్వహించారు. తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని కళాశాలల నుండి వందమందిపైగా సెలక్షన్‌లో పాల్గొన్నారు. క్రీడా నైపుణ్యం కలిగిన వారిని ఎంపిక చేసి సౌత్ జోన్ ఇంటర్ వర్సిటీ క్రీడా పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. ఈ సెలక్షన్లను ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా తెలంగాణ వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. యాదగిరి హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు సౌత్‌జోన్ ఇంటర్ వర్సిటీ పోటీలలో పాల్గొని చక్కని ప్రతిభను కనపరచాలని అన్నారు. ఖోఖో పురుషుల జట్టు యూనివర్సిటీ ఆఫ్ కాళికాట్ కేరళలో డిసెంబర్ 26 నుండి 30 వరకు జరుగుతాయని పేర్కొన్నారు. ఖోఖో మహిళల జట్టు ఈనెల 26 నుండి 29 వరకు తమిళనాడులోని సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ తమిళనాడులో నిర్వహిస్తారని తెలిపారు. ఈ సెలక్షన్ లో వర్సిటీ క్రీడావిభాగం డైరెక్టర్ డాక్టర్ బాలకిషన్, డాక్టర్ బి.ఆర్ నేత,ఫిజికల్ డైరెక్టర్స్ అనిల్ కుమార్, సౌమ్య, జూనియర్ అసిస్టెంట్ నరేష్ జాదవ్ పాల్గొన్నారు.

ఓటరుగా పేర్లు నమోదు చేసుకునేలా చొరవ చూపాలి

- రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కలెక్టర్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

అర్హులైన వారందరు తప్పనిసరిగా ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకునేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు చొరవ చూపాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకుని పక్కాగా ఓటరు జాబితా రూపకల్పన కోసం తోడ్పాటును అందించాలని అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశమై ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. 2024 జనవరి 01 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న వారందరు ఓటర్లుగా పేరు నమోదు చేసుకునేలా క్షేత్రస్థాయిలో కృషి చేయాలన్నారు. జనవరి 6న డ్రాఫ్ట్ రోల్ పబ్లిష్ అవుతుందని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు దీనిని క్షుణ్ణంగా పరిశీలించి, జాబితాలో ఎలాంటి తప్పులు ఉన్నా తమ దృష్టికి తేవాలని సూచించారు. ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు ఉంటే ప్రజలు సైతం ఫారం-8 ద్వారా బూత్ లెవెల్ అధికారికి ఫిర్యాదు చేయాలని కలెక్టర్ సూచించారు. మృతిచెందిన వ్యక్తుల పేర్లు ఓటరు జాబితాలో ఉంటే, వారి కుటుంబ సభ్యులకు నోటీసులు ఇచ్చి వివరణ తీసుకొని వాటిని తొలగించాలని చెప్పారు. రెండు చోట్ల ఒక వ్యక్తికి ఓటు ఉంటే వాటిలో ఒక దానిని తొలగించుకునే విధంగా చూడాలన్నారు. డ్రాఫ్ట్ రోల్‌పై జనవరి 22 వరకు అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని, వాటిని పరిష్కరించిన మీదట 2024 ఫిబ్రవరి 08 న తుది ఓటరు జాబితాను విడుదల చేస్తామని తెలిపారు. కాగా, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ పోలింగ్ కేంద్రాల పునర్వ్యవస్థీకరణ కోసం రూపొందించిన ప్రతిపాదనల గురించి కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఎక్కడైనా పోలింగ్ కేంద్రాలు మూడు కిలోమీటర్ల దూరం ఉన్నట్లయితే, అలాంటి వాటి గురించి అధికారుల దృష్టికి తేవాలన్నారు. ఈ విషయమై ఇప్పటికే జిల్లా యంత్రాంగం క్షేత్రస్థాయి పరిశీలన జరిపి నిబంధనలకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసేలా ప్రతిపాదనలు రూపొందించిందన్నారు. నియోజకవర్గాల వారీగా మార్పులు చేయవలసిన పోలింగ్ కేంద్రాలపై చర్చించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి, ఎన్నికల విభాగం అధికారులు, పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు

యువజన సంఘాలకు కేసీఆర్ క్రికెట్ కిట్ల పంపిణి


క్రికెట్ కిట్లు అందజేస్తున్న సర్పంచ్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని బషీరాబాద్‌లో పలు యువజన సంఘాలకు కేసీఆర్ క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు. ఈ మేరకు శుక్రవారం గ్రామ పంచాయతీలో కార్యాలయం ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ సక్కారం అశోక్ చేతుల మీదుగా గ్రామంలోని అన్ని యువజన సంఘ సభ్యులకు కేసీఆర్ క్రికెట్ కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ అశోక్ మాట్లాడుతూ గ్రామ యువత క్రీడల్లో ఉన్నంతంగా రాణించడం ద్వారా గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. క్రీడలో రాణించడం ద్వారా కూడా ప్రభుత్వ ఉద్యోగాలను సాధించేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. క్రీడల ద్వారా యువతలో స్నేహభావం పెంపొందుతుందని, శారీరకధారుఢ్యం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఉపసర్పంచ్ కస్తూరి విక్రమ్, నెల్ల రమేష్, నారాయణ, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

నేడే పెద్దమ్మ 20వ వార్షికోత్సవం

బోనాలు

నవతెలంగాణ-డిచ్‌పల్లి


మాట్లాడుతున్న బొడ్డు రవి

ఇందల్ వాయి మండలంలోని యెల్లారెడ్డి పల్లి గ్రామ పరిధిలోని ధర్పల్లి-ఇందల్ వాయి రహదారి పై ఉన్న పెద్దమ్మ ఆలయ 20వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం అభిషేకం, అర్చనలు, కళ్యాణం, బోనాల ఊరేగింపు, అన్న సత్రం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు బొడ్డు రవి శుక్రవారం తెలిపారు. ఈ వార్షికోత్సవంలో భాగంగా గ్రామం నుండి ఆలయం వరకు బోనాలను ఊరేగిస్తామని, అన్నారు. ఈ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి భారీ సంఖ్యలో ప్రజలు భక్తులు పాల్గొంటారని ఆయన తెలిపారు ఇప్పటికే ఆలయంలో సర్వాంగ సుందరంగా ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు.కార్యక్రమంలో ఆర్ సాయిలు, పి నడ్పి సాయిలు, గంగాధర్, సాగర్, మల్లయ్య, సునీల్, రజనికాంత్, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి మల్లన్న ఉత్సవాలు ప్రారంభం

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలకేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో శనివారం నుండి మల్లన్న ఉత్సవాలు ప్రారంభం అవుతున్నట్లు యాదవ సంఘ పెద్దమనుషులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఈ నెల 23 శనివారం రోజున మల్లన్న స్వామి పల్లకి సేవ,24 ఆదివారం మల్లన్న బోనాలు, 25న అన్నదానం, జాతర, రాత్రి మల్లన్న ఒగ్గు కథ, 26న మంగళవారం తెల్లవారుజామున అగ్నిగుండం దున్నడం, నాగవెల్లి బోనాలు ఉంటాయని తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

అర్థశాస్త్ర పరిశోధనలే ఆర్థిక ప్రగతికి మూలాధారాలు


నవతెలంగాణ-డిచ్‌పల్లి

అర్థశాస్త్ర పరిశోధనలే దేశ ఆర్థిక ప్రగతికి మూలాధారని అర్థశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఏ పున్నయ్య పేర్కొన్నారు.అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం దత్తాంశ సేకరణ అనువర్తనీయత అనే అంశాపై తెలంగాణ యూనివర్సిటీ లోని ఆర్ట్స్ కళాశాల సెమినార్ హాల్లో చర్చ కార్యక్రమాన్ని డాక్టర్ పున్నయ్య ప్రారంభించారు. మోడరేటర్స్‌గా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్స్ న్యానేశ్వర్, వెంకటేశ్ పాల్గొని ప్రామాణికమైన దత్తాంశంతోనే వాస్తవ ఫలితాలు వస్తాయని, దత్తాంశ సేకరణకు నిబద్ధతతో ప్రశ్నావళిని రూపొందించుకోవాలన్నారు. దేశ వ్యాపితంగా వన్ నేషన్ వన్ రేషన్ అనే నినాదంతో ప్రజా పంపిణీ పథకాన్ని ముందుకు తీసుకుపోవాలని ప్రధానమంత్రి ప్రకటించిన సందర్భంగా ఒక సర్వేను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆధార్ బేస్‌గా జరిగే రేషన్ కార్డు కన్వర్టబిలిటీని ప్రజలందరూ వినియోగించుకోవాలని, అవగాహన పెంచుకోవాలని ప్రశ్నావళి రూపొందించారు. దానిపై విద్యార్థులతో ముఖాముఖిగా చర్చించారు. విద్యార్థులు ప్రత్యక్షంగా ప్రశ్నలు అడిగి ప్రశ్నావళి నిర్మాణంలో తలెత్తే అనేక అనుమానాలను నివృత్తి చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో అర్థశాస్త్ర విభాగం నుండి సుమారు 150 మంది విద్యార్థులు అవగాహన పొందారు. ఈ అవగాహన కార్యక్రమానికి డాక్టర్ సంపత్, డాక్టర్ నాగరాజు పాత, డాక్టర్ స్వప్న, డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్,లు పరిశోధనలో అనుభవాలను తెలిపారు.

దివ్యాంగుల కోసం ఉచిత బస్సులు ఏర్పాటు చేయడం అభినందనీయం

నవతెలంగాణ-కంఠేశ్వర్


బస్సును ప్రారంభిస్తున్న జడ్పీ చైర్మన్

నగరంలోని స్థానిక మారుతి నగర్‌లోగల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్‌స్ట్రక్షన్ ప్రధాన కార్యాలయం వద్ద దివ్యాంగుల ప్రయాణ సౌకర్యార్థం స్నేహ సొసైటీ బస్‌ను కొనుగోలు చేసి శుక్రవారం నిజామాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ గాదన్న గారి విటల్ రావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల సౌకర్యార్థం వీరికి ఉచిత ప్రయాణం కల్పించడానికి స్నేహ సొసైటీ స్కూల్ బస్సు కొనుగోలు చేసి దివ్యాంగులకు ఇంటి నుండి పాఠశాల వరకు ఉచితంగా తీసుకురావడం అభినందనీయమని అన్నారు. దివ్యాంగులు స్కూలు బస్సు ద్వారా సురక్షితంగా ప్రయాణించ గలుగుతారని, దాదాపు 145 మంది దివ్యాంగులకు ఉచిత పరవాన్న సౌకర్యం కల్పించడంలో స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, ప్రిన్సిపల్ జ్యోతి, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరి, కోఆర్డినేటర్ కిరణ్మై మహేష్ తదితరులు పాల్గొన్నారు.

స్నేహ సొసైటీలో ఘనంగా సపోజ్ క్రిస్టమస్ వేడుకలు

నవతెలంగాణ-కంఠేశ్వర్


సపోజ్ వేడుకల్లో పాల్గొన్న స్నేహ సొసైటీ విద్యార్థులు

స్నేహ సొసైటీ దివ్యాంగ విద్యార్థులు సపోస్ క్రిస్టమస్ వేడుకలను నిర్వహించడం గొప్ప విషయమని విద్యార్థులు వికలాంగులు కారని సకలాంగుల కంటే మిన్న అని నిజామాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్న గారి విట్టల్ రావు నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్ అన్నారు. శుక్రవారం నగరంలోని స్థానిక మారుతి నగర్‌లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్‌స్ట్రక్షన్ దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలలో సపోజ్ క్రిస్టమస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్న గారి విట్టల్ రావు. నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్ హాజరై కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్న గారి విట్టల్ రావు మాట్లాడుతూ.. ఈ రోజుల్లో తల్లిదండ్రులు భారమని భావిస్తున్న చిన్నారులు స్నేహ సొసైటీ లాంటి స్వచ్ఛంద సంస్థ ముందుకు వచ్చి దివ్యాంగులకు విద్యను అందిస్తూ క్రీడలలో ప్రోత్సహిస్తూ వారి అభివృద్ధి కోసం కృషి చేస్తున్నందుకు ప్రత్యేకంగా అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఒక్కొక్క మతానికి ఒక్కొక్క దేవుడు ఉన్నాడని ఒక్కొక్క మతస్తులు వారి గ్రంథాలను పవిత్ర గ్రంధాలుగా భావిస్తారని అన్ని గ్రంథాల్లోని సారాంశం ప్రేమ సౌభ్రాతత్వం అని తెలియజేశారు. నూతనంగా ఏర్పడ్డ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలందరికీ మంచి సంక్షేమ పథకాలను అందించాలని కోరారు. అదేవిధంగా నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్ మాట్లాడుతూ దివ్యాంగుల దినోత్సవం రోజు స్నేహ సొసైటీ దివ్యాంగుల పాఠశాల విద్యార్థులు వారి ప్రతిభను ప్రదర్శించడం, అదేవిధంగా సపోజ్ క్రిస్మస్ వేడుకలను సైతం స్నేహ సొసైటీ యాజమాన్యం ప్రోత్సహించి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. దివ్యాంగ విద్యార్థులు హాస్టల్లో ఉండి చదువుకున్నప్పటికీ వారి ప్రతిభకు భంగం కలవకుండా చక్కగా శ్రద్ధతో చదివి ఉన్నత శిఖరాలను అధిగమించాలని పిలుపునిచ్చారు. క్రిస్మస్ అంటే ఆరాధన అని క్రిస్మస్ అంటే క్రీస్తు ఆరాధన అని ఏసుప్రభు ప్రజల కోసం ఎంతో కష్టపడ్డారని ఆయన తన చివరి రక్తం బొట్టు ప్రజల కోసం కష్టపడ్డారని ఏసుప్రభు గురించి తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన సీఎస్ఐ చర్చ్ పాస్టర్ స్టాన్లీ మాట్లాడుతూ సపోస్ క్రిస్మస్‌లో నృత్యం వివిధ రకాల వేషధారణలతో అలరించిన అధ్యాపక బృందానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు అభినందనలు సిఎస్ఐ చర్చి తరఫున తెలియజేస్తున్నామన్నారు. దివ్యాంగ విద్యార్థులు చేసిన నృత్యాలు ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, కోఆర్డినేటర్ కిరణ్మయి, ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రియదర్శిని, వివేక్ టెన్నిసన్, మానసిక వికలాంగుల పాఠశాల విద్యార్థులు, సిబ్బంది అంధుల పాఠశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలి

- జిల్లా సహకార అధికారి సింహాచలం


మాట్లాడుతున్న డీసీవో సింహాచలం

నవతెలంగాణ-ఆర్మూర్

సకాలంలో రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలని జిల్లా సహకార అధికారి సింహాచలం అన్నారు. పట్టణ కేంద్రంలోని రైతు వేదికలో భీంగల్, ఆర్మూర్ డివిజన్ ఎరువుల డీలర్లకు, సొసైటీ సీఈఓ లకు వ్యవసాయ శాఖ, సహకార శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం డీలర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడైనా ఎరువులు కావలసిన డీలర్లు ఎప్పటికప్పుడు పై అధికారులకు సమాచారం ఇవ్వాలని, అధిక ధరలకు ఎరువులను విక్రయించకూడదని, జిల్లాలో ఏ సహకార సంఘంలోనైనా ఎరువుల కొరత ఉంటే సంబంధిత కార్యదర్శులపై చర్యలు ఉంటాయని, రైతులెవరు ఆందోళన చెందాల్సిన పని లేదని, యాసంగికి సరిపడా నిల్వలు ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఏ విజయలక్ష్మి ,మండల వ్యవసాయ అధికారి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగానికి ప్రాధాన్యత ఇవ్వాలి

- తెలంగాణలో నూతన ప్రభుత్వం విద్యను బలోపేతం చేయాలి
- విద్యార్థులందరికి ఉచిత బస్‌పాస్ సౌకర్యం కల్పించాలి
- పిడిఎస్‌యు

నవతెలంగాణ-భీంగల్

పిడిఎస్‌యూ మండల కన్వీనర్ నరసింహ కోరారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి పేదలకు, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల విద్యను కాపాడాలని అన్నారు. విద్యార్థులందరికి ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించాలని కోరారు. విద్యారంగాన్ని పట్టించుకోని బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు ఓటమి రుచి చూయించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్కాలర్‌షిప్‌లు, రీయింబర్స్ మెంట్, మెష్ చార్జీలు సకాలంలో ఇవ్వక పోతే పోరాటం తప్పదని అన్నారు. గత ప్రభుత్వం కాపాడుకోవలసిన విద్య రంగాన్ని వదిలేసి ప్రయివేటుకు వత్తాసు పలికిందని, ఈ ప్రభుత్వం అయినా ప్రైవేట్ విద్యా సంస్థలల్లో ఇష్టాను సారంగా వసూలు చేస్తున్న ఫీజులను కట్టడి చేసి ,అన్ని వర్గాల విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. ఇప్పుడు అధికారం లోకి వచ్చిన ప్రభుత్వం వెంటనే విద్య రంగంలోని ఖాళీలను భర్తీ చేసి అందరికీ ఉచితమైన నాణ్యమైన విద్యను అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మహేందర్, కృష్ణ, మణికంఠ, కార్తీక్ పాల్గొన్నారు.

నేడు ఉత్తర ద్వారా దర్శనం

నవతెలంగాణ-ముప్కాల్

వేంపల్లి గ్రామంలో శనివారం రోజు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారా దర్శనం ఉదయం 6:30 గంటల నుంచి ప్రారంభమౌతుందని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు శుక్రవారం తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

దొరల పాలన పోయి ప్రజా పాలన వచ్చింది

- మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత
- నిజామాబాద్ ప్రెస్‌క్లబ్‌లో సపోజ్ క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-కంఠేశ్వర్



సపోస్ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ముఖ్యఅతిథులు, ప్రెస్‌క్లబ్ సభ్యులు

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో దొరల పాలన పోయిందని, ప్రజా పాలన వచ్చిందని నిజామాబాద్ మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత అన్నారు. శుక్రవారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సపోజ్ క్రిస్మస్ వేడుకలను శు క్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత మాట్లాడుతూ.. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల కోసం సంక్షేమ ఫలాలు, జర్నలిస్టులకు ఎలాంటి అవసరాలు ఉన్న ఆ సమయంలో తక్షణమే చేయడం జరిగిందని, ఇప్పుడు కూడా తాము చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రస్తుతం జర్నలిస్టులకు ఏ అవసరమున్న తన దృష్టికి తీసుకువస్తే అధికారంలో ఉన్న తమ కాంగ్రెస్ పార్టీ దృష్టికి తీసుకువెళ్లి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆవరణంలో నిజామాబాద్ ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల్లో ఉన్న క్రైస్తవుల కోసం సపోజ్ క్రిస్మస్ వేడుకలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఒక సపోస్ క్రిస్మస్ వేడుకలే కాకుండా అనేక రకాలుగా సామాజిక కార్యక్రమాలతో పాటు ప్రతి పండగలను ప్రతి సంవత్సరం ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం గొప్ప విషయమని, అందుకు ప్రెస్ క్లబ్ ఆదర్శంగా ముందుకు సాగుతుందని అన్నారు. నిజామాబాద్ ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షులు అంతడుపుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి శేఖర్ మాట్లాడుతూ.. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అన్ని పండగలను అన్ని కార్యక్రమాలను కుల మతాలకతీతంగా నిర్వహించడం జరుగుతుందని, అన్నారు. నిజామాబాద్ సీఎస్ఐ చర్చ్ ఫాదర్ రెవరండ్ ప్రకాష్ మాట్లాడుతూ.. నిజామాబాద్ ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను నిర్వహించడం గొప్ప విషయమని, జర్నలిస్టులు ప్రభుత్వాలకు ప్రజలకు వారధిగా పనిచేస్తారు కాబట్టి వారికి ఎలాంటి సమస్యలు గానీ ఇలాంటి ఇబ్బందులు కూడా ఉండకుండా ఏసుప్రభువు ఆశీస్సులు ఉంటాయని అన్నారు. అంతకుముందు సిఎస్ఐ చర్చ్ యూత్ మెంబర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రతి ఒక్కరిని అలరించాయి. ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలితకు ఘన స్వాగతం పలుకుతూ ఆమెతో కలిసి దేవుని పాటలు పాడుతూ, నృత్యాలు చేసి ప్రతి ఒక్కరిని అలరిస్తూ ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో చర్చి సభ్యులు క్రిస్టఫర్, సన్నీ, మైఖేల్, జయనంద్ ప్రిస్లి, తో పాటు క్రైస్తవ జర్నలిస్టులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఉర్దూ జర్నలిస్టులు ప్రతి ఒక్కరూ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. అనంతరం ముఖ్య అతిథులు పాస్టర్ చేతులమీదుగా కేక్ కట్ చేసి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరై కార్యక్రమాన్ని ఘనవిజయం చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా నిజామాబాద్ ప్రెస్ క్లబ్ కమిటీ తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

సైకిల్‌పై శబరిమలకు

- అంకాపూర్‌లో భిక్ష ఏర్పాటు చేసిన ముస్లిం భక్తుడు



నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధి లోని పెర్కిట్‌కు చెందిన బాలరాజ్ స్వామి శుక్రవారం 1450 కిలోమీ టర్లు గల శబరిమలకు సైకిల్‌పై బయలు దేరాడు. పట్టణంలోని జంబి హనుమాన్ ఆలయ ప్రాంగణం నుండి ఈయన బయలుదేరగా పలువురు అయ్యప్ప స్వాములు శుభాకాంక్షలు తెలిపారు.

అంకాపూర్‌లో భిక్ష ఏర్పాటు చేసిన ముస్లిం సోదరుడు

మండలంలోని అంకాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ రఫీక్ అనే ముస్లిం సోదరుడు శుక్రవారం అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేసినాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనుషులలో కులమత విభేదాలు ఉండవద్దని, అందరూ కలిసి ఉండాలని, ఐకమత్యాన్ని చాటేందుకు భిక్షను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా గురుస్వాములు నాగేష్ శర్మ ,నంబి నరేష్ ,అల్లా కొండ భోజన్న, వడ్ల శ్రీనివాస్, సుధా సీడ్స్ నితిన్, మచ్చర్ల రమేష్, కన్నె స్వామి నలంద ప్రసాద్ తదితరులు మహమ్మద్ రఫీక్ సేవా నిరతిని కొనియాడారు.

నాటు కోళ్ల పెంపకం ద్వారా ఉపాధి

- చేపల పెంపకం కొరకు శిక్షణ రుణాలు సద్వినియోగం చేసుకోండి
- ఏపీఎం రవీందర్‌రెడ్డి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి


మాట్లాడుతున్న ఏపీఎం రవీందర్‌రెడ్డి

నాటు కోళ్ల పెంపకం ద్వారా ఉపాధి పొందవచ్చని ఏపిఎం రవీందర్ రెడ్డి గురువారం అన్నారు. మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో మండల మహిళా సమైక్య సమావేశం జిల్లా సమైక్య కార్యదర్శి వనిత అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపిఎం మాట్లాడుతూ.. నాటు కోళ్ల పెంపకం ద్వారా ప్రజలకు ఆదాయం పొందవచ్చని అన్నారు. చేపల పెంపకం కొరకు దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తు చేసుకున్న మహిళా రైతులకు చేపల పెంపకం కొరకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. మహిళా సంఘ సభ్యులు ప్రతి సంఘానికి ఐదు లక్షల నుంచి 20 లక్షల వరకు బ్యాంకు రుణాలు ఇవ్వడం జరుగుతుందని, తీసుకున్న బ్యాంకు రుణాలు ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించుకోవాలని కోరారు. స్త్రీనిధి రుణాలు వినియోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఫుడ్ ప్రాసెస్ యూనిట్లను ఏర్పాటు చేసుకుంటే 50 వేల నుంచి కోటి రూపాయల వరకు అందజేయడం జరుగుతుందన్నారు. లక్షకు 35 శాతం సబ్సిడీ ఉంటుందని తెలిపారు. అనంతరం అధ్యక్షురాలు గ్రామ సంఘాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వనిత మండల సమైక్య ప్రతినిధులు అన్ని గ్రామాల నుంచి వచ్చిన గ్రామ సంఘాల అధ్యక్షులు, డియం జి జనార్ధన్, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు మండల సమైక్య సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
శనివారం | డిసెంబర్ 23, 2023 | www.navatelangana.com

ఇంటి పన్నులు సకాలంలో చెల్లించాలి


గ్రామసభలో పాల్గొన్న పలువురు

నవతెలంగాణ-భిక్కనూర్

ఇంటి పన్నులు సకాలంలో చెల్లించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని మండలంలోని అంతంపల్లి సర్పంచ్ మధు మోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభలో మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ 100శాతం ఇంటి పన్నులు చెల్లించాలని, గ్రామ సమస్యలు ఏమైనా ఉంటే గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలియజేయాలని, గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మంజుల సంజీవరెడ్డి, కార్యదర్శి స్నేహ, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ లైన్ మార్చాలని వినతి


మాట్లాడుతున్న గ్రామస్తులు

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని రామేశ్వర్‌పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న విద్యుత్ సబ్ స్టేషన్ కొరకు 33 కెవి విద్యుత్ లైన్ ఇంటి స్థలాలు, ఇంటి పైనుండి వెళుతున్న కారణంగా భవిష్యత్తులో విద్యుత్ లైన్ ద్వారా ప్రమాదం సంభవించే అవకాశం ఉందని, విద్యుత్ అధికారులు స్పందించి 33 కెవి విద్యుత్‌లైన్‌ను మరోచోటి నుంచి తీసుకెళ్లాలని గ్రామ బాధితులు విద్యుత్ అధికారులకు వినతిపత్రం అందజేశారు.

గణితంపై పట్టు సాధించాలి

- సూచించిన ఉపాధ్యాయులు
- ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి
- విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలు

నవతెలంగాణ-విలేకరుల బృందం

విద్యార్థులు గణితంపై పట్టు సాధించాలని గణిత ఉపాధ్యాయులు సూచించారు. భారతీయ గణిత శాస్త్రవేత్త రామానుజన్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం పలు పాఠశాలల్లో రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించారు.

రెంజల్: ప్రపంచ గణిత శాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా విద్యార్థులకు గణితంపై అవగాహన కల్పించినట్టు గంధ శాస్త్ర ఉపాధ్యాయురాలు సుష్మ పేర్కొన్నారు. విద్యార్థుల భయాన్ని తొలగించడానికి వివిధ రకాలైన గణిత సూత్రాలను తయారు చేసి ప్రదర్శించారు. దీనిలో భాగంగా వ్యాసరచన పోటీలు, రంగోలి, గణిత శాస్త్ర ఉపకరణాలను విద్యార్థులచే తయారు చేయించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ చెన్నప్ప, అయేషా ఫాతిమా, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ మమ్మాయి నాగరాజ్, గణిత ఉపాధ్యాయురాలు సుష్మ, ఉపాధ్యాయులు ధంలా, గీత, శ్రీనివాస్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

భిక్కనూర్ : పట్టణంలోని శ్రీ చైతన్య విద్యానికేతన్ పాఠశాలలో పాఠశాల ఆవరణలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ రేణు


తాడ్వాయి : గణిత ఉపాధ్యాయుడికి సన్మానం

కుమార్, ప్రిన్సిపాల్ అశోక్ యాదవ్ మాట్లాడుతూ.. గణిత శాస్త్రంలో శ్రీనివాస రామానుజన్ గొప్పతనం గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, భవాని, భాగ్యలక్ష్మి, పిఈటి శ్రీనివాస్, నవీన్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలను ఘనంగా కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ యూసుఫ్ హుస్సేన్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో గణిత శాస్త్ర అధ్యాపకులు సతీష్‌కుమార్‌ను కళాశాల విద్యార్థులు అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. గణిత శాస్త్రం ప్రాధాన్యత గురించి వివరించారు. ప్రతి విద్యార్థి గణిత శాస్త్రంపై పట్టు సాధించాలని సూచించారు. గణితం చదివిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి : మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారతీయ గణిత శాస్త్రవేత్త రామానుజన్ జయంతిని పురస్కరించుకొని స్థానిక ఆదర్శ పాఠశాలలో గణితానికి సంబంధించిన వ్యాసరచన పోటీలను, క్విజ్ పోటీలను నిర్వహించారు. రామానుజన్ నంబర్ 1729 విద్యార్థుల ఆకారంలో కూర్చోబెట్టారు. క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సాయిబాబా, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు అంజలప్ప జనార్ధన్, శివాజీ, ఉపాధ్యాయులు శశి శంకర్, నాగరాజు, శ్రీనివాస్, స్రవంతి, లక్ష్మి, నరసయ్య, గంగాప్రసాద్, అజయ్, శివకుమార్, అనిల్, మధుసూదన్, ప్రభాకర్, ప్రదీప్‌కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.



ఎడపల్లి : అంకెల ఆకారంలో విద్యార్థులు

దోస్పల్లి జీపీని సందర్శించిన విద్యార్థులు


దోస్పల్లిలో విద్యార్థులు

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని దోస్పల్లి గ్రామంలో గత వారం రోజులుగా వివిధ రాష్ట్రాలకు చెందిన జాతీయ గ్రామీణ అభివృద్ధి విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు గ్రామస్థాయిలో నిర్వహిస్తున్న అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలోకి వెళ్లి ప్రజలతో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ సునితా పటేల్, జీపీ కార్యదర్శి జాదవ్ మనోహర్‌తో కలిసి గ్రామంలో తిరిగి ప్రజల జీవన విధానం, ఆర్థిక స్థితి గతులు, దైనందిక జీవితం, ఆరోగ్యం, విద్యతో పాటు గ్రామపంచాయతీ, పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, ఆశాకార్యకర్తల సేవలు, చౌకధర దుకాణం, స్వయం సహాయక సంఘాల పనితీరు, వ్యవసాయం, ఉపాధి వాటిని పరిశీలించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్ రాష్ట్రాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు హైదరాబాద్‌లోని జాతీయ గ్రామీణ అభివృద్ధి సంస్థలో పీజీ, డిప్లొమా విద్యార్థులు ఉన్నారని జీపీ కార్యదర్శి తెలిపారు. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నిజాంషుగర్స్ ఫ్యాక్టరీ కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ-బోధన్



నిజాంషుగర్ ఫ్యాక్టరీకి చెందిన కార్మికుల బకాయి వేతనాలను ప్రభుత్వం తక్షణమే చెల్లించి ఆదుకోవాలని నిజాంషుగర్స్ ఫ్యాక్టరీ కార్మిక సంఘం నాయకులు రవిశంకర్ గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. 2015 డిసెంబర్ 23న అర్థరాత్రి ప్రభుత్వం అక్రమంగా లే ఆఫ్ చేసిందని ఆరోపించారు. దాంతో వందలాది మంది కార్మికులు వారి కుటుంబాలు రోడ్డున పడ్డారని పేర్కొన్నారు. నేటికీ ప్రతీ రాజకీయ పార్టీ నాయకులు నిజాంషుగర్స్ ఫ్యాక్టరీ సమస్యపై రాజకీయం చేశారు తప్ప ఇప్పటికీ కార్మికులకు కనీసం బకాయి వేతనాలు ఇప్పించలేరని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో సభా సంఘం ఏర్పాటు చేసి ఫ్యాక్టరీని అక్రమ పద్ధతుల్లో జాయింట్ వెంచర్ చేశారన్నారు. జాయింట్ వెంచర్ చేసినప్పుడు అనేక అక్రమాలు జరిగాయని ఆరోపించారు. సభాసంఘం నివేదికను అమలుచేసి ఫ్యాక్టరీని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే నిజాం షుగర్ కార్మికులను, రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని కోరారు. కార్మికులు డిసెంబర్ 23 బ్లాక్ డేగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా కార్మికుల బకాయి వేతనాలు ఇప్పించి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న పలువురు

నవతెలంగాణ-రెంజల్

గ్రామీణ ప్రాంతాలలోని నిరుపేద కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించినట్టు పేపర్‌మిల్ సర్పంచ్ హలీమా ఫారుక్ పటేల్ పేర్కొన్నారు. శుక్రవారం వికాసి భారత్ సంకల్ప యాత్రలో భాగంగా స్థానిక గ్రామపంచాయతీలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు 17 శాఖలకు సంబంధించిన అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. భారతదేశంలో 80కోట్ల మంది భారతీయులకు ఆహార భద్రత కల్పించినట్టు వారన్నారు. పీఎం విశ్వకర్మ పథకం ద్వారా చేతివృత్తుల వారు మూడు లక్షల రూపాయల వరకు రుణాన్ని పొందవచ్చని అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, ఎంపిఓ గౌస్ ఉద్దీన్, ఐసిటిఎస్ సూపర్వైజర్ ప్రమీల రాణి, ఫారుక్ పటేల్, ముఖిద్ ఖాన్, నజీబ్ ఖాన్, రమేష్ సోన్ కాంబ్లే, రవీందర్ బాబు, గ్రామ కార్యదర్శి అమ్రిన్, ఫ్యాక్ట్ కంపెనీ నుంచి నీలిమ, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడీలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

146 మంది ఎంపీల సస్పెండ్ అప్రజాస్వామికం

- సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ బోధన్ డివిజన్ కార్యదర్శి పట్టవరదయ్య

నవతెలంగాణ-బోధన్



ఇటీవల పార్లమెంట్‌లో చోటుచేసుకున్న పొగ బాంబు ఘటనపై సమగ్ర చర్చ జరగాలని, దోషులను కఠినంగా శిక్షించాలని, దేశ భద్రతను కాపాడాలని ప్రతి పక్షాలు కోరుతుంటే సమాధానం చెప్పకుండా ప్రతి పక్షాల గొంతు నొక్కే చర్యలు చేపట్టాడాన్ని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ తీవ్రంగా ఖండిస్తుందని పుట్ట వరదయ్య శుక్రవారం తెలిపారు. ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ఎండగడుతు, ప్రభుత్వాన్ని నిలదీస్తున్న 146 మంది ఎంపిలను సస్పెండ్ చేయడం అప్రజాస్వామికమని పేర్కొన్నారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పార్లమెంట్‌లో నిరంకుశంగా బిజెపి ప్రభుత్వం వ్యవహరించడాన్ని త్రీవంగా వ్యతిరేకిస్తూ, నియంతృత్వ చర్యలను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఖండించాలని విజ్ఞప్తి చేశారు.

ఆగని ఇసుక అక్రమ రవాణా

- రెండు ట్రాక్టర్లు పట్టుకున్న పోలీసులు

నవతెలంగాణ-బిచ్కుంద

బిచ్కుంద మండలంలోని ఖత్గాం, షెట్లూర్, హస్గుల్, పుల్కల్ గ్రామాల మంజీర పరివాహక ప్రాంతం నుంచి అనుమతులు లేకుండా అక్రమంగా రాత్రి సమయాల్లో ఇసుక రవాణా కొనసాగుతున్నది. రెవెన్యూ అధికారులు, పోలీసులు ఇసుక రవాణా అరికట్టేందుకు ఎన్ని చర్యలు తీసుకున్నా మంజీర పరివాహక ప్రాంత గ్రామాలలో కొందరు ముఠాగా ఏర్పడి యథేచ్చగా ట్రాక్టర్లు, లారీలు, టిప్పర్ల ద్వారా ఇసుక రవాణా చేస్తున్నారు. శుక్రవారం ఉదయం మండలంలోని పుల్కల్ గ్రామ సమీపాన పోలీసులు హస్గుల్ గ్రామానికి చెందిన ఒక ట్రాక్టర్, పుల్కల్ గ్రామానికి చెందిన ఒక ట్రాక్టర్ పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. రెండు మూడు రోజుల క్రితం టిప్పర్ల ద్వారా పొరుగు రాష్ట్రమైన కర్నాటకకు ఇసుక తరలిస్తున్నారని సమాచారం మేరకు పోలీసులు ఇసుక టిప్పర్‌ను పట్టుకొని మైన్స్ అధికారులకు అప్పజెప్పడంతో మైన్స్ అధికారులు 50 వేల జరిమానా విధించినట్లు ఎస్సై మురళి తెలిపారు. గతంలో పట్టుకున్న ట్రాక్టర్లకు అధికారులు నామమాత్రపు జరిమానాలు విధించడంతో ఇసుక మాఫియా ఇసుక రవాణాను యథేచ్చగా కొనసాగిస్తున్నారని, పట్టుకున్న ట్రాక్టర్ల యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి మైన్స్ అధికారుల ద్వారా భారీ జరిమానాలు విధిస్తే అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేసినట్లు అవుతుందని స్థానిక ప్రజలు కోరుతున్నారు.


పట్టుకున్న ఇసుక ట్రాక్టర్లు

సమస్యల పరిష్కారానికే గ్రామసభ

- సర్పంచ్ బట్టు హన్మండ్లు

నవతెలంగాణ-ఎడపల్లి

గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి గ్రామసభ నిర్వహించినట్లు సర్పంచ్ బట్టు హనుమాన్లు తెలిపారు. మండలంలోని మంగల్‌పాడు గ్రామ పంచాయతీలో శుక్రవారం సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. సభకు అన్ని శాఖల అధికారులతో పాటు గ్రామపెద్దలు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి రామిరెడ్డి పంచాయతీకి సంబంధించిన లావాదేవీలను సభలో చదివి వినిపించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడారు. గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో గ్రామ అభివృద్ధి ఎంతగానో జరిగిందని ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఆయన పాలకవర్గంతో పాటు గ్రామ అభివృద్ధికి సహకరించిన గ్రామపెద్దలకు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఎడపల్లి మండల వ్యవసాయ శాఖ విస్తీర్ణ అధికారిని జ్యోతి మాట్లాడారు. రైతులు రైతు బీమా, రైతుబంధు రానివారు ఉన్నట్లయితే వెంటనే తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఆమె అన్నారు. ఈ మధ్యకాలంలో ఎవరైనా మృతి చెందితే వెంటనే సంబంధిత శాఖ అధికారులను సంప్రదించాలని ఆమె కోరారు. రైతుబంధు రాని రైతులు సైతం రైతులకు సంబంధించిన అన్ని విధాల ధృవీకరణ పత్రాలను తమ కార్యాలయంలోని అధికారులకు సమర్పిస్తే తాము సైతం ఉన్నత అధికారులకు నివేదిస్తామని ఆమె తెలిపారు. సమావేశంలో ఉప సర్పంచ్ కుంట శ్రీనివాస్, ఎంపీటీసీ అరుగుల వనజ నాగరాజు, వ్యవసాయ శాఖ అధికారి జ్యోతి, పంచాయతీ కార్యదర్శి రామిరెడ్డి, ఆయా శాఖల అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.


గ్రామ సభలో పాల్గొన్న పంచాయతీ పాలకవర్గం

ప్రజలకు ఉచిత సేవలందించడమే లయన్స్ క్లబ్ లక్ష్యం

- లయన్స్ క్లబ్ ఆఫ్ అంతర్జాతీయ అధ్యక్షులు బ్రియాన్ సిహాన్

నవతెలంగాణ-ఎడపల్లి

గ్రామీణ ప్రాంతాలలోని నిరుపేదలకు, అణగారిన వర్గాల ప్రజల అభ్యున్నతికి, ఉచిత సేవలందించడమే లయన్స్ క్లబ్ లక్ష్యమని అందుకు అంతర్జాతీయ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ బ్రియాన్ సిహాన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కొత్తపల్లి వీర్రాజు శేషారత్నం మెమోరియల్ వృద్ధాశ్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో లయన్స్ క్లబ్ సేవలు అందిస్తుందని అన్నారు. ఇప్పటికే భూకంపాలు, ప్రకృతి వైపరీత్యాలు, కంటి వైద్య శిబిరాలు, ఉచిత శస్త్ర చికిత్సలు అందించడంలో లయన్స్ క్లబ్ ముందు నిలిచిందని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో వృద్ధాశ్రమాలు నిర్మించడం అభినందనీయమని తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకుంటే లయన్స్ క్లబ్‌కు మరిన్ని ప్రోత్సాహకాలు లభిస్తాయని వివరించారు.

ఎడపల్లి మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో బాలబాలికలకు నోట్ పుస్తకాలు అలాగే ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదివి మండల స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించిన బాల బాలికలకు నగదు అందించడం గర్వించదగ్గ విషయమని ఆయన పేర్కొన్నారు. మూగజీవాలకు ఉచిత పశువైద్య శిబిరాలను ఏర్పాటు చేసి జీవాలను కాపాడటంలో క్లబ్ ప్రతినిధులు అందిస్తున్న సేవలు హర్షనీయమని ఆయన పేర్కొన్నారు. వృద్ధులకు, అనాథలకు అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం అంగన్వాడీ కేంద్రాల చిన్నారులకు మౌలిక సౌకర్యాలు కల్పించడం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో అంతర్జాతీయ లయన్ బాబురావు, బసవేశ్వర రావు, గవర్నర్ లక్ష్మీ బసవేశ్వరరావు, కొడాలి కిషోర్, శ్రీనివాసరావు, మెరిసే, గంగారెడ్డి, కదం ప్రకాష్‌రావు, కృష్ణారావు, మనోజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లయన్స్ క్లబ్ ఆఫ్ అంతర్జాతీయ అధ్యక్షులు

ఎల్లారెడ్డిలో బ్రెయిలీ కిట్స్ అందజేత


కిట్స్ అందజేస్తున్న సంస్థ ప్రతినిధులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో సహిత విద్యలో భాగంగా సమగ్ర శిక్ష, అలిమ్కో సంస్థ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ నెలలో వికలాంగుల సహాయ ఉపకరణాల నిర్ధారణ పరీక్షలు జరిపారు. అందులో భాగంగా శుక్రవారం ఎల్లారెడ్డి మండలానికి చెందిన అర్హులైన ఇద్దరు బ్లైండ్ దివ్యాంగులకు గోలిచందన, గోలి అశ్వినిలకు బ్రెయిలీ కిడ్స్ ఉచితంగా మంజూరు చేశారు. ఆ మంజూరు అయిన రెండు బ్రెయిలీ కిట్స్‌ను ఎంఈఓ వెంకటేశం చేతుల మీదుగా ఎల్లారెడ్డి మండల వనరుల కేంద్రంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో భవిత సిబ్బంది వెంకటేశం, శివకుమార్, ఎంఆర్సి సిబ్బంది అశోక్, కాశిరాం, లక్ష్మణ్ పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్‌తో మందుల పిచికారీ

- రైతులకు అవగాహన

నవతెలంగాణ-రెంజల్

వికాసి భారత్ సంకల్ప యాత్రలో భాగంగా ఫ్యాక్ట్ కంపెనీవారు డ్రోన్ సహాయంతో పంటలకు మందుల పిచికారీపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఫ్యాక్ట్ కంపెనీ ద్వారా నీలిమ విచ్చేసి రైతులకు మందుల పిచికారీపై అవగాహన కల్పించారు. ఈ పిచికారీ ద్వారా రైతులకు ఎంతో సహాయ సహకారం అవుతుందని ఆమె పేర్కొన్నారు. చీడపీడల నివారణకు రైతులు వాడే మందులను పంటలకు కుదుళ్ల వరకు మందు వెళ్లడానికి ఈ డ్రోన్లు ఎంతో సహకరిస్తాయని ఆమె పేర్కొన్నారు. ఒక్క ఎకరానికి మందు పిచికారీ చేయడానికి సుమారుగా 500 రూపాయలు ఖర్చవుతుందని ఆమె తెలిపారు. నేడు నీలా, పేపర్‌మిల్ గ్రామంలో పొగాకు పంటపై డ్రోన్ ద్వారా పంటలను ఎలా రక్షించుకోవాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు ఫారుక్ పటేల్, నజీర్ ఖాన్, ముఖిద్, రమేష్, సోన్‌కంలే, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



వికలాంగ విద్యార్థులు ఫిజియో తెరఫీ పరీక్షలు వినియోగించుకోవాలి

నవతెలంగాణ-పిట్లం

ఫిజియోథెరపీ పరీక్షలను వికలాంగు విద్యార్థులు వినియోగించుకోవాలని మండల విద్యాధికారి దేవి సింగ్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని భవిత సెంటర్లో విద్యనభ్యసిస్తున్న ఎనిమిది మంది వికలాంగ విద్యార్థులకు డాక్టర్ విశాలాక్షి ఫిజియోథెరపీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వికలాంగుల అభ్యున్నతి నిమిత్తం ప్రతి వారం క్రమం తప్పకుండా డాక్టర్ విశాలాక్షి నిర్వహిస్తున్న ఫిజియోథెరపీ పరీక్షలను ప్రతిఒక్కరూ క్రమం తప్పకుండా పాల్గొనాలన్నారు. ఫిజియోథెరపీ పరీక్షలతో అవయవలోపాలు కొంతమేరకు సక్రమమయ్యే వీలుంటుందన్నారు. తల్లిదండ్రులు వారి ఇంటి వద్ద వికలాంగ విద్యార్థులకు చిన్న చిన్న ఆసనాలు, వ్యాయామం చేయించాలని సూచనలు సలహాలిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కమల్ కిషోర్, సిబ్బంది గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.


ఫిజియోథెరఫీ పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

పధానమంత్రి యోజన పథకాలను వినియోగించుకోవాలి

ఇన్చార్జి ఎంపీడీవో బ్రహ్మానందం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

ప్రధానమంత్రి యోజన పథకాలను అందరూ వినియోగించుకోవాలని ఇన్చార్జి ఎంపిడిఓ బ్రహ్మానందం శుక్రవారం అన్నారు. మండలంలోని తొర్లికొండ బ్రాహ్మణపల్లి గ్రామాల్లో వికసిత భారత్ సంకల్ప యాత్రలో భాగంగా భారత దేశ అభివృద్ధికి అధికారులతో ప్రజలతో గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. మొదటగా వికసిత భారత్ సంకల్ప యాత్రకు సంబంధించిన వాహనానికి అధికారులు విద్యార్థులు చప్పట్లతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ, వైద్యశాఖ, అంగన్వాడి, ఆయుష్మాన్ భారత్ ఐకెపి తదితర డిపార్ట్మెంట్లు కేంద్ర ప్రభుత్వం ద్వారా అందుతున్న పథకాల గురించి ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో తొర్లికొండ సురేష్, బ్రాహ్మణపల్లి సర్పంచ్ లత దేవరాజ్, ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరూ ఐక్యంగా ఉండాలి

అంతర్జాతీయ మానవ సంఘీభావ దినోత్సవం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ లో జరిగిన అంతర్జాతీయ మానవ సంఘీభావం దినోత్సవానికి ప్రొఫెసర్. కే. అపర్ణ విభాగధిపతిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ అపర్ణ మాట్లాడుతూ ప్రపంచమంతా స్వేచ్ఛ, సమానత్వం, శాంతి చేకూరాలని ప్రజలందరూ ఐక్యమతంగా ఉండాలని పిలుపునిచ్చారు.ప్రొఫెసర్ సిహెచ్.అంజనేయులు మాట్లాడుతూ మనవ సంబంధాలను కాపాడుకోవాలని మానవ సంబంధాల విలువల్ని గొప్పతనాన్ని ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. ప్రొఫెసర్ నాగరాజు మాట్లాడుతూ ప్రపంచ దేశాలు ఐకమత్యంగా ఉంటూ ప్రజలందరికీ శాంతినిచ్చే విధంగా మానవ హక్కులకు అనుగుణంగా ఉండాలని తెలిపారు. డాక్టర్ నాగరాజు విద్యార్థులకు పి పి టి ప్రజెంటేషన్, వీడియో ప్రజెంటేషన్ ఈ ద్వారా కార్యక్రమ గొప్పతనాన్ని తెలిపారు. కార్యక్రమంలో ఎంబీఏ, ఐఎంబిఏ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటి పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి

లొక్కిడి విజయ రాములు



మాట్లాడుతున్న సర్పంచ్ లొక్కిడి విజయ రాములు

నవతెలంగాణ-ధర్పల్లి

ఇంటి పన్నుల వసూళ్లపై గ్రామసర్పంచ్ దృష్టి సాధించారు. సర్పంచ్ లొక్కిడి విజయ రాములు మండలంలోని సీతాయిపేట్ పేట గ్రామంలోని ప్రజలకు ఇంటింటికి తమ సిబ్బందితో తిరుగుతు టాక్సీలు కట్టాలని అవగాహన కల్పిస్తున్నారు. గ్రామఅభివృద్ధిని సాధించుకోవాలంటే గ్రామస్తులు తమతమ ఇండ్ల టాక్సీలు కట్టి గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఇందుకు పంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామకార్యదర్శితో పాటు సర్పంచ్ శుక్రవారం పన్నులు వసూలు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి యేడు ట్యాక్సులు కట్టడంలో గ్రామస్తులు పూర్తిగా సహకరిస్తారన్నారు. ఈరోజువరకు 60 శాతం వసూళ్ల అయ్యాయని మరికొన్ని రోజుల్లో వంద శాతం కట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి తిరుపతి, వార్డు సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.

తల్లిదండ్రుల పేరును, జిల్లా పేరును



యువజన ఉత్సవంలో మాట్లాడుత్నున జడ్పీ చైర్మన్

నిలబెట్టాలి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

తల్లిదండ్రుల పేరును, జిల్లా పేరును నిలబెట్టాలని జడ్పీ చైర్మన్ దాదన్న గారి విఠల్ రావు అన్నారు. శుక్రవారం నగరంలోని స్థానిక న్యూ అంబేద్కర్ భవన్‌లో నిజామాబాద్‌లో జిల్లా స్థాయి యువజన ఉత్సవ పోటీలు-2024 నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ దాదాన్నగారి విట్టల్ రావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.గెలుపొందిన ప్రథమ, ద్వితీయ బాహుమతులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభను కనబర్చిన వారికి ప్రశంసించారు. యువత మీద భారత దేశం ఎన్నో ఆశలు పెట్టుకుందని అన్ని రంగాల్లో యువత ముందుండాలని కోరారు. ఈ కాంపిటేషన్ ఈవెంట్స్ పోటీల్లో నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ డివిజన్లకు సంబందించిన 200 మంది కళాకారులు, 8 అంశాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమ ముగింపు సభలో నగర మేయర్ నీతు కిరణ్ పాల్గొని విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. జిల్లా యువజన, క్రీడల అధికారి జె. ముత్తెన్న, న్యాయనిర్ణేతలుగా సిర్ప లింగం, ఉమ బాల, పాయల్, బుజంగం, నటరాజ్, వ్యక్యాతగ సాయి బాబు పాల్గొన్నారు. మరియు ఎ. సురేష్, ఆర్. గంగాదాస్, ఎం. ప్రశాంత్ సిబ్బంది, యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్డీసీసీబీ నూతన సిఇఓగా నాగభూషణం వందే



బాధ్యతలు స్వీకరిస్తున్న నాగభూషణం

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

నిజామాబాద్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు నూతన సిఇఓగా నాగభూషణం వందే శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు సీఈఓగా పని చేసిన గజానంద్ పదవి కాలం పూర్తి అవడంతో తెలంగాణ రాష్ట్ర సహకార బ్యాంకు(టిఎస్‌సిఏబీ) నాగభూషణంని ఎన్డీసీసీబీ నూతన సిఇఓగా ఎంపిక చేసిందని, నాగభూషణం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ)లో జనరల్ మేనేజర్‌గా విధులు నిర్వహించి గత సంవత్సరం పదవి

మోపాల్ సింగిల్ విండో చైర్మన్‌పై మళ్ళీ అవిశ్వాసం

- **డీసీవోకు సభ్యుల వినతి**

నవతెలంగాణ-మోపాల్

మోపాల్ మండల కేంద్రంలో గల సొసైటీ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానానికి సభ్యులు తెరలేపారు. నాలుగు సంవత్సరాల కాలం నుండి ఇద్దరు చైర్మన్లు మారారు. మూడో వ్యక్తి అయినటువంటి న్యాల్కల్ గ్రామానికి చెందిన బి.ఉమాపతిరావు ప్రస్తుతం చైర్మన్‌గా కొనసాగుతున్నారు. మొదటగా ఎలక్షన్ జరిగిన తర్వాత మోపాల్ గ్రామానికి చెందిన డీ. కిషోర్‌రావు చైర్మన్‌గా ఎన్నికయ్యారు. కరోనా కాలంలో ఆయన మరణించారు. ఆ తర్వాత సిర్పూర్ గ్రామానికి చెందిన వైస్ చైర్మన్ అయిన సుమన్ రెడ్డి అలియాస్(చిన్నారెడ్డి) దాదాపు ఒక సంవత్సరకాలం ఇన్‌ఛార్జి చైర్మన్‌గా కొనసాగారు. ఆయనే పూర్తి కాలం చైర్మన్‌గా కొనసాగుతాడని అందరూ అనుకున్నారు. కానీ ఆ సమయంలో మోపాల్ గ్రామానికి చెందిన సతీష్ రెడ్డికి, సిర్పూర్ గ్రామానికి చెందిన ఉమాపతిరావు మధ్య చైర్మన్ కోసం పోటీ జరిగింది. కానీ అప్పటి రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ఎమ్మెల్సీ కవిత సహకారంతో ఆ సమయంలో ఉమాపతి రావు ఏకగ్రీవంగా చైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఇద్దరు వ్యక్తులు కూడా టిఆర్ఎస్ పార్టీ కి చెందిన వారు కావడం గమనార్హం. ఉమాపతిరావు చైర్మన్‌గా కొనసాగడం రెండు సంవత్సరాలు కాలం గడిచింది. మళ్లీ ఆయనపై సభ్యులందరూ శుక్రవారం డిసిఓ సింహాచలంను కలిసి అవిశ్వాస తీర్మానానికి తెరలేపారు. ఆయనపై పోటీకి మోపాల్ గ్రామానికి చెందిన సతీష్ రెడ్డి, ముల్లంగి గ్రామానికి చెందిన నర్సారెడ్డి చైర్మన్ రేస్‌లో ఉన్నట్టు సమాచారం. కాకపోతే ప్రస్తుత చైర్మన్ ఉమాపతిరావుకు రైతుల్లో మంచి పేరు ఉంది. సకాలంలో ఎరువులు అందించడంలో కానీ రైతుల ధాన్యం కొనుగోలు విషయంలో కానీ ఆయన పాత్ర కీలకం. చాలామంది. రైతులకు ఎన్డీసీసీ బ్యాంక్‌లో రుణ సదుపాయం కల్పించడంలో కూడా ఆయన దోహదపడ్డారు. అలాగే పాలకవర్గంతో పాటు రైతులతో కూడా సత్సంబంధాలు కొనసాగిస్తూ సౌమ్యుడుగా మంచి వ్యక్తిగా మండలంలో పేరు ఉంది. కాకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత మళ్లీ అవిశ్వాసానికి తెరపడింది. మోపాల్ సొసైటీ పరిధి మండలంలో కెల్లా చాలా పెద్ద సొసైటీ. ఇందులో మోపాల్, కంజర, ముల్లంగి, నర్సింగ్ పల్లి, సిరిపూర్, న్యాల్కల్ ఉన్నాయి. దాదాపు ఈ గ్రామాలన్నీ మేజర్ గ్రామపంచాయతీలు. రెండు తాండాలు కూడా ఈ సొసైటీ పరిధిలో ఉన్నాయి. ఈసారి అవిశ్వాసం నెగ్గుతుందా కొత్తవారికి అవకాశం ఉంటుందా.. లేక ప్రస్తుత చైర్మన్ ఉమాపతి రావు కొనసాగుతారా.. వేచి చూడాలి. సొసైటీ అనేది ఒక



అవిశ్వాసం కోసం వినతిపత్రం అందజేస్తున్న సభ్యులు

సంఘం మాత్రమే. దాన్ని రాజకీయంగా వాడుకుంటున్నారు. తప్ప అది కేవలం రైతుల శ్రేయస్సు కోసం మాత్రమే ఏర్పడింది. ప్రస్తుతం రిజర్వేషన్ లేని పదవి అది ఒకటి మాత్రమే కాబట్టి దానికి పోటీ రోజు రోజుకు తీవ్రమై రాజకీయ నిరుద్యోగిత పెరుగుతుంది. కాబట్టి, రాష్ట్రంలో ప్రతి దగ్గర కూడా చైర్మన్ విషయంలో పోటీ తీవ్రతరమవుతుంది. అంతేకాకుండా సొసైటీ నియమావళి ప్రకారం నాలుగు సంవత్సరాలకు ఒకసారి మాత్రమే అవిశ్వాసం పెట్టే తీర్మానం ఉంటుంది. ఇప్పుడున్న పాలకవర్గం పదవి కాలం ఫిబ్రవరి 2025 వరకు కొనసాగుతుంది. ఇంతకుముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ టిడిపి ప్రభుత్వం ఉన్న సమయంలో రెండున్నర సంవత్సరాలకి అవిశ్వాస తీర్మానం ఉండేది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగ ఉన్న సమయంలో నాలుగు సంవత్సరాల వరకు అవిశ్వాసం పెట్టే వీలు లేకుండా ఆయన గవర్నమెంట్ జీవోను తీసుకురావటం జరిగింది. ప్రస్తుతం అవిశ్వాసం తీర్మానం పెట్టే కాంగ్రెస్ నాయకులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం, అలాగే నాలుగు సంవత్సరాలు గడవటం ఒకేసారి జరగడం వారికి కలిసివచ్చినట్టు ఉంది. అంతేకాకుండ డైరెక్ట్ గా ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు ఎవరికి కూడా పదవి కాలాన్ని పొడిగించే వీలుండదు కానీ రాజ్యాంగరిత్యా కేవలం సొసైటీ పరిధిలోని చైర్మన్, పాలకవర్గ పదవీ కాలాన్ని పొడిగించే అవకాశం మాత్రమే ఉంటుంది. గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కొందరు సొసైటీ చైర్మన్లు తొమ్మిది సంవత్సరాలు, మరికొందరు చైర్మన్లు ఏడు సంవత్సరాలు తమ పదవి కాలాన్ని కొనసాగించారు. కాకపోతే సొసైటీ చైర్మన్‌లకు, బ్యాంక్ చైర్మన్ కూడా ప్రోటోకాల్ పరిధి ఉండదు. చాలా సంవత్సరాల నుండి చైర్మన్లు తమను కూడా ప్రోటోకాల్ పరిధిలోకి తీసుకురావాలని గవర్నమెంట్‌ను అభ్యర్థిస్తున్నారు వారి కల ఎప్పటికి నెరవేరుతుందో వేచి చూడాలి.

మున్సిపల్ పాలకవర్గం అవినీతిపై విచారణ చేయిస్తాం

పిసిసి ప్రచార కమిటీ సభ్యులు కోల వెంకటేష్

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పాలకవర్గం అవినీతిపై కలెక్టర్‌తో విచారణ చేయిస్తామని పిసిసి ప్రచార కమిటీ సభ్యులు కోలా వెంకటేష్, పట్టణ అధ్యక్షులు సాయిబాబ గౌడ్ అన్నారు. పట్టణంలోని మెడికల్ అసోసియేషన్ భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు, నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓడిపోయినప్పటికి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, గతంలో నియోజకవర్గం అభివృద్ధి చేసిందే కాంగ్రెస్ పార్టీ అని, పదేళ్లలో అభివృద్ధి జరుగలేదని అన్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయగానే ఆరుగ్యారంటీల అమలు ఫైల్‌పై రేవంత్ రెడ్డి సంతకం చేశారని, 48 గంటల్లో రెండు గ్యారంటీలు అమలు చేశామని, 100 రోజుల్లో మిగిలిన గ్యారంటీలు అమలు చేస్తాం అని అన్నారు. నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న ఎత్తిపోతల



సమావేశంలో మాట్లాడుతున్న కోల వెంకటేష్

పథకాలు, ప్రస్తుతం ఉన్నవాటికి మారమ్మతులు చేస్తామని తెలిపారు. లక్కంపల్లి సెజ్ లో పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తామని, మద్దత్తు ధరలు కల్పిస్తామని అన్నారు. ఆర్మూర్ పట్టణానికి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తామని, లెదర్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తామని తెలిపారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి రాగానే గత నాలుగేళ్లలో మునిసిపల్ అవినీతిపై ప్రత్యేక విచారణ చేయిస్తామని అన్నారు. మున్సిపల్ అవిశ్వాసంకు కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి సంబంధం లేదని, అది పార్టీ అంతర్గత వ్యవహారమని తెలిపారు. బీఆర్ఎస్‌కు చెందిన మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారనేది ఊహాగానాలేనని, అవినీతి పరులను చేర్చుకుని ఆ మరకలను కాంగ్రెస్ పార్టీ అంటించుకోదని అన్నారు. రానున్న పార్లమెంట్, స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీ బలోపేతం కొరకు ఎవరిని పార్టీలో చేర్చుకోవాలో పార్టీ అధిష్టానంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. పదేళ్ల కాంగ్రెస్ పార్టీ పక్షాన ఉండి పార్టీ మనుగడకు, కష్టపడిన కార్యకర్తలకు, నాయకులకు సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. సమావేశంలో నాయకులు మీర్ మాజీద్, షేక్ ఆసిఫ్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అబ్దుల్ ఫాయిమ్,మీసాల రవి, బట్టు శంకర్, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బాల కిషన్, బిసి సెల్ అధ్యక్షులు దొండి రమణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ అగర్వాల్, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు అఫ్రోజ్, సీనియర్ నాయకులు అజ్జు, అబ్దుల్ బారి, దాసరి అనిల్, చరణ్ రెడ్డి, పూల నర్సయ్య, ఉస్మాన్, నల్ల గంగాధర్, పాషా, అభినవ్, భగత్, దినేష్, విజయ్, కిషోర్, మురళి, నవీద్, వాసి, రాజకుమార్, రమణ తదితరులు పాల్గొన్నారు.

క్లినికల్ మేనేజ్మెంట్లో అనేక అవకాశాలు

- **రిసోర్స్ పర్సన్లు**

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలో ఫార్మసూటికల్ కెమిస్ట్రీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో క్లినికల్ డాటా అవకాశాలు సవాలు అనే అంశంపై శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ఆస్పైర్ క్లినిక్ అకాడమీ వరంగల్ నుండి బి. కృష్ణవేణి, ఎస్ ప్రియాంక రిసోర్స్ పర్సన్స్‌గా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతదేశంలో క్లినికల్ మేనేజ్మెంట్లో అనేక అవకాశాలు ఉన్నాయని, వీటిని యువత సంపూర్ణంగా వినియోగించు కుంటే భవిష్యత్తులో అనేక మందికి ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. ఆధునిక సమాజంలో క్లినికల్ డాటా మేనేజ్మెంట్లో అనేక రకాల స్కిల్స్, కౌశలాలు అభివృద్ధి జరిగిగాయని ఆ స్కిల్స్, కౌశలాలు ఉపయోగించుకుంటే యువత ఇందులో ముందడుగు వేస్తుందని పేర్కొన్నారు. క్లినికల్ మేనేజ్మెంట్ స్కిల్స్, అనువర్తనీయంపై విద్యార్థులకు శిక్షణ కల్పించారు. విద్యార్థులు అనుమానాలను నివృత్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్స్ గా పాల్గొన్న ఎస్పైర్ అకాడమీ వరంగల్ నిర్వాహకులు తెలంగాణ యూనివర్సిటీలో ఫార్మాసూటికల్ డిపార్టెంటు విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌తో పాటు జాబ్ అవకాశాలు కల్పిస్తామని వాగ్దానం చేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ఫార్మాసూటికల్ కెమిస్ట్రీ విభాగాన్ని టీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్. ఎం.యాదగిరి అభినందించారు. కార్యక్రమంలో కార్యశాల సమన్వయకర్త డాక్టర్ బోయపాటి శిరీష,డాక్టర్ నసీం, డాక్టర్ వాసం చంద్రశేఖర్, డా. మావురపు సత్యనారాయణ, నర్సయ్య, రమ్య పాల్గొన్నారు.

ఘనంగా గణిత దినోత్సవం

నవతెలంగాణ-బాల్కొండ

గణిత దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని శాంభవి ఉన్నత పాఠశాలలో విద్యార్థులు మాథ్స్‌కి సంబంధించిన ప్రయోగాలను చేశారు. వాటి గురించి ఉపాధ్యాయులకు వివరించారు. వీటిని పాఠశాల చైర్మెన్ బొట్ల మధుసూదన్ రాజు, కరస్పాండెంట్ బొట్ల రవీంద్ర ప్రసాద్, ఉపాధ్యాయులు ఆసక్తిగా తిలకించారు.



గణిత ప్రదర్శనలు తిలకిస్తున్న కృష్ణవేణి డైరెక్టర్లు, ప్రిన్సిపాల్

మండల కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో మాథ్స్ పాఠశాల డైరెక్టర్లు కోటగిరి భానుచందర్ ఆకుల లక్ష్మణ్, ప్రిన్సిపాల్ విజయ్ కర్తన్ ఆసక్తిగా తిలకించారు.

ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- **ఎంపిఓ శ్రీనివాస్‌గౌడ్**

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండలంలోని ఆయా గ్రామాల్లో ప్లాట్లు కొనుగోలు చేసుకున్న లబ్దిదారులు ఎల్ఆర్ఎస్ ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీంను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీఓ శ్రీనివాస్ గౌడ్, నడ్పల్లి గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శి నిట్టు కిషన్ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని నడిపల్లి గ్రామపంచాయతీలో ఆన్లైన్లో నమోదవుతున్న వాటిని ఎంపీఓ శ్రీనివాస్‌గౌడ్ పరిశీలించారు ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వ ఆదేశానుసారం క్రమబద్ధీకరణ చేపట్టడం జరుగుతుందన్నారు. దీంతో ప్లాట్లను కొనుగోలు చేసిన లబ్ధిదారులకు బ్యాంకునుండి రుణాలు, ఇతర సౌకర్యాలు నేరుగా పొందే అవకాశం ఉంటుందన్నారు. ఇప్పటికీ నడపల్లి గ్రామపంచాయతీలో 2310 ఎల్ఆర్ఎస్ కింద దరఖాస్తులు వచ్చాయని, దానిలో భాగంగానే ఇప్పటి వరకు 370 దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేయడం జరిగిందని, గ్రేడ్ వన్ కార్యదర్శి నిట్టు కిషన్‌రావు వివరించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ప్లాట్లు కొనుగోలు చేసుకున్న వారు ఉంటే వెంటనే నడ్పల్లి మేజర్ గ్రామ పంచాయతీలో



మాట్లాడుతున్న ఎంపీవో

దరఖాస్తులు సకాలంలో చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం జూనియర్ అసిస్టెంట్ రజాత్, కృష్ణ, రాము తదితరులు పాల్గొన్నారు.

గణితమనేది వినూత్న శాస్త్రీయ ఆవిష్కరణలకు మూలం

- **ఘనంగా జాతీయ మ్యాథమెటిక్స్ డే**
- **శ్రీనివాస రామానుజన్‌కు ఘన నివాళ్లు**

నవతెలంగాణ-విలేకరుల

గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ 136 జయంతిని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవ వేడుకలను ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శ్రీనివాస రామానుజన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా విద్యార్థులు గణిత చార్టులు, నమూనాలు ప్రదర్శించారు.

కమ్మర్‌పల్లి: గణితంపై పట్టు సాధిస్తే మేధస్సుకు చురుకుదనం పెరిగి అన్ని రంగాల్లోను మంచి ఫలితాలు పొందవచ్చని మండలంలోని హాస కొత్తూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి ఎల్ ఎస్ చారీ, గణిత ఉపాధ్యాయులు కృష్ణ కుమార్ అన్నారు. రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులతో గణిత ప్రతిజ్ఞ చేయించారు. రామానుజన్ లాగా ప్రతి ఒక విద్యార్థి ముందడుగు వేయాలని, గణితం అంటే భయం తొలగించుకోవడం ద్వారా అందులో నిష్ణాతులు కావచ్చని అన్నారు.

మండల కేంద్రంలోని క్రిష్ణవేణి ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్రానికి సంబంధించిన ఆకారాలు అయిన చతురస్రం, దీర్ఘ చతురస్రం, గోళాకారం, త్రిభుజం ఆకారాలు విద్యార్థులు తయరు చేసి ప్రదర్శించారు. అంకెలతో కూడిన గోడ గడియారమ తయారు చేశారు. గణితం లోని కూడికలు, తీసివేతలు, గుణకారాలు, భాగాహరాలు ఏవిధంగా చేయాలో చార్ట్ ద్వారా ప్రదర్శించి, గణితం చేయడానికి ముఖ్యంగా ఎక్కాలు అవసరం వాటిని చార్ట్ ద్వార ప్రదర్శించి విద్యార్థులు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చిలుక గంగా ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ కుందారం సచిన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భీంగల్: పట్టణ కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో కరస్పాండెంట్ షఫీ రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులను పరిశీలించి, గణిత శాస్త్ర



కమ్మర్‌పల్లి : కృష్ణవేణి పాఠశాలలో..

ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సన, ప్రధానోపాధ్యాయుడు రాధాకృష్ణన్ నాయర్, గణిత ఉపాధ్యాయుడు శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

పట్టణ కేంద్రంలోని శ్రీ సరస్వతి విద్యా మందిర్ భీంగల్ పాఠశాలలో విద్యార్థులకు ఉపన్యాస, క్విజ్ పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల అధ్యక్షులు డాక్టర్ జి. బసంత్ రెడ్డి మీదుగా బహుమతులను అందజేశారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు కే. రవికుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జి. నర్సారెడ్డి, ఫ్లోర్ ఇన్చార్జులు గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సిరికొండ: సిరికొండ మండలంలోని కిడ్స్ పార్క్ స్కూల్లో శ్రీనివాస్ రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కరస్పాండెంట్ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ గణితం అంటే భయాన్ని విడి జీవితంలో మంచి స్థాయిలో స్థిరపడాలని విద్యార్థులకు సూచించారు విద్యార్థులకు క్విజ్ మరియు గణితం, ముగ్గులు పోటీలు నిర్వహించి వారికి బహుమతులు ఇచ్చారు. గణితానికి సంబంధించిన చార్టులను విద్యార్థులు ప్రదర్శించారు. హెడ్ మాస్టర్ ఆసిఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

గణితమనేది వినూత్న శాస్త్రీయ ఆవిష్కరణలకు మూలమని, ఉత్తమ గణిత పరిజ్ఞానంతో సమాజాన్ని శాసించే స్థాయికి చేరవచ్చని సిరికొండ తహసీల్దార్



ఆర్మూర్: చేపూర్ క్షత్రియ పాఠశాలలో..

రవీందర్ రావు అన్నారు. సత్యశోధక్ పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య ఉపాధ్యాయులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించిచారు. విద్యార్థులతో గణిత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి సిరికొండ తహసీల్దార్ రవీందర్ రావు ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులు రూపొందించి ప్రదర్శించిన వివిధ గణిత చార్టులు, నమూనాలను వీక్షించి వారి సృజనాత్మకతను అభినందించారు. విద్యార్థులకు గణితంపై నిర్వహించిన వివిధ పోటీల్లోని విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

మోపాల్: మండలంలోని మంచిప్ప గ్రామంలో గల ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో గణిత దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులు ప్రేమలత మాట్లాడుతూ గణితం అనేది మనం చేసే ప్రతి పనిని ప్రభావితం చేస్తుందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రచయిత వేదిక సభ్యులు లక్ష్మణ్, అనిత, ప్రసన్నకుమారి, ఇందిర, తదితరులు పాల్గొన్నారు

డిచ్‌పల్లి: ఇందల్ వాయి మండలంలోని నల్లవెల్లి గ్రామంలోని శ్రీ జ్ఞాన సరస్వతి పాఠశాలలో విద్యార్థులు తమ నైపుణ్యాన్ని చాటుతు గణిత శాస్త్రానికి సంబంధించిన వివిధ రకాల ప్రాజెక్టులు చేసి వాటి గురించి అవగాహన కల్పించారు. పాఠశాల డైరెక్టర్ సాంబారి ప్రమీల మోహన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సిరికొండ: సత్యశోధక్ పాఠశాలలో విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న తహసీల్దార్

ఆర్మూర్ : పట్టణంలోని జెంటిల్ కిడ్స్ ప్లే స్కూల్లో గణిత దినోత్సవంలో కరస్పాండెంట్ లయన్ ప్రకాష్ గుజరాతి, ప్రిన్సిపాల్ లత ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు గాంధీనగర్ ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాలనాధికారి పద్మ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. గోవింద్ పెట్ ఆలూరు, మిర్జాపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధాన ఉపాధ్యాయులు మడ వేడి పద్మావతి, నరేందర్ ,కుంట శ్రీనివాస్ రెడ్డి, పి ఆర్ టి య ప్రధాన కార్యదర్శి మమ్మద్ అశ్వక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని చేపూర్ క్షత్రియ పాఠశాలలో గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని క్షత్రియ విద్యా సంస్థల కార్యదర్శి శ్రీ అల్జాపూర్ దేవేందర్ జ్యోతి ప్రజ్వలన చేశారు. బాల్యదశలోనే గణితంలో ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపిన మేదావి శ్రీనివాస రామానుజన్ అని ప్రిన్సిపాల్ అన్నారు. 2012 నుండి మన దేశంలో గణిత శాస్త్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామని శ్రీ స్వామి అన్నారు. విద్యార్థులు గణితశాస్త్ర ప్రదర్శనలు అద్భుతంగా ప్రదర్శించారు. శ్రీనివాస రామానుజన్ జీవిత సన్నివేశాల గురించి నాటక రూపంలో ప్రదర్శించారు.



భీంగల్ : లిటిల్‌ఫ్లవర్‌స్కూల్లో రామానుజన్‌కు నివాళ్లు అర్పిస్తూ..

తాడ్‌బిలోలి ఆరోగ్య ఉప కేంద్రం తనిఖీ



నవతెలంగాణ-రెంజల్

మండలంలోని తాడ్‌బిలోలి ఆరోగ్య ఉపకేంద్రాన్ని డిప్యూటీ డిఎంహెచ్వో విద్య శుక్రవారం తనిఖీ చేశారు. ఆరోగ్య సిబ్బందికి తగు సలహాలు సూచనలు ఇచ్చారు. ఆరోగ్య ఉప కేంద్రాన్ని బలోపేతం చేయడానికి నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ సంబంధించిన దస్తావేజులను ఆమె పరిశీలించారు. అనంతరం గ్రామాల్లోకి వెళ్లి ప్రతి శుక్రవారం ఆరోగ్య కార్యకర్తలు, ఆశలు ఫ్రైడే ఫ్రైడేకు సంబంధించిన పనులను ఆమె పరిశీలించారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, దోమల నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. డ్రైనేజీలను ఆమె క్షుణంగా పరిశీలించారు. ఆరోగ్య సిబ్బందికి సలహాలు, సూచనలు అందజేశారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి కరిపే రవీందర్, జెల్ల రవి, లక్ష్మీనారాయణ, నిర్మల, మంజుల, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

బీబీపేట్‌లో పెట్రోల్ బంకులు బంద్



నవతెలంగాణ-దోమకొండ

బీబీపేట్ మండల కేంద్రంలోని ఆయా కంపెనీల పెట్రోల్ బంకులు గత రెండు రోజుల నుంచి మూసి ఉన్నాయి. బంక్ నిర్వాహకులు బంకులను వివిధ కారణాలతో బంద్ చేయడంతో ద్విచక్ర వాహనదారులు, ఫోర్ వీలర్స్ వాహనదారులు పెట్రోల్, డీజిల్ లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం యాసంగి సీజన్ ప్రారంభమైంది. అందులో భాగంగా పొలం దమ్ము కొట్టేందుకు, దున్నేందుకు వ్యవసాయ పనుల కోసం ట్రాక్టర్లకు డీజిల్ అవసరం. అయితే పెట్రోల్ బంక్‌లు బంద్ ఉండటంతో డీజిల్ కోసం ట్రాక్టర్ యజమానులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది.

ఎమ్మెల్యే పదవి.. ప్రజల భిక్ష

- కార్యకర్తలకు జీవితాంతం రుణ పడి ఉంటా
- కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణారెడ్డి

నవతెలంగాణ-కామారెడ్డి

తనకు ఎమ్మెల్యే పదవి ప్రజల భిక్ష అని.. అలాగే తన గెలుపునకు కృషిచేసిన కార్యకర్తలకు జీవితాంతం రుణ పడి ఉంటానని కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. శుక్రవారం కామారెడ్డి నియోజకవర్గ బీజేపీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనాన్ని రాజారెడ్డి గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ.. కామారెడ్డి బీజేపీ కార్యకర్తల కష్టం, నియోజకవర్గ ప్రజల భిక్ష ఈ ఎమ్మెల్యే పదవి అని, పార్టీ కోసం నిస్వార్థంగా గత 5 ఏళ్ల నుంచి పని చేసిన ప్రతి కార్యకర్తకు జీవితాంతం రుణ పడి ఉంటానని అన్నారు. 'ప్రజలకు అందుబాటులో ఉందాం - ఇచ్చిన ప్రతి మాట నెరవేర్చుదాం' అని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ప్రజలవద్దకు వెళ్ళి పాలన చేసి కామారెడ్డి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజ కవర్గంగా తీర్చిదిద్దుదామని అన్నారు. బీజేపీ పార్లమెంటు ఇంఛార్జి బద్దం మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇద్దరు ఉద్దండులను ఓడించిన చరిత్ర రమణారెడ్డితో పాటు ప్రతి బీజేపీ కార్యకర్తకు చెందుతుందని అన్నారు. ఇదే స్ఫూర్తితో పని చేసి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరడం ఖాయం అని అన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణా తార మాట్లాడుతూ.. గత ఐదేళ్లుగా చేసిన ఉద్యమాలు, నిత్యం ప్రజల మధ్య ఉంటూ పార్టీ కోసం పని చేస్తూ ప్రజా సమస్యలపై పోరాడిన ఫలితం ఇప్పుడు కామారెడ్డిలో బీజేపీ గెలుపు అని అన్నారు. సమావేశంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కామారెడ్డి ఎమ్మెల్యే

యువతి అదృశ్యం



నవతెలంగాణ-రామారెడ్డి

యువతి అదృశ్యమైన ఘటన మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన బోదాసు స్వప్న (18) గురువారం మధ్యాహ్నం బయటకు వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి, రాత్రి వరకు తిరిగి రాలేదు. దీంతో చుట్టుపక్కల, బంధుమిత్రుల ఇండ్లల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. శుక్రవారం తండ్రి రామయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నేడు ఇంటర్వ్యూలు

నవతెలంగాణ-సదాశివనగర్

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల మర్కల్‌లో కామర్స్ సబ్జెక్టు బోధించుటకు దరఖాస్తు చేసుకున్న అర్హత కలిగిన, ఆసక్తిగల మహిళా అభ్యర్థులు శనివారం కళాశాలలో నిర్వహించే ఇంటర్వ్యూ, డెమోకు సంబంధిత సర్టిఫికెట్లతో ఉదయం 10 గంటలకు హాజరు కావాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.రాధిక తెలిపారు.

నేడు సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపీపీ మాధవి బాలరాజ్‌గౌడ్ అధ్యక్షతన ఉదయం 11 గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ లక్ష్మీ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మదన్ మోహన్ పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సమావేశానికి ఆయాశాఖల అధికారులు, ఎల్లారెడ్డి మండల ప్రజాప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

యాసంగి పంటకు నీరు విడుదల

నవతెలంగాణ కామారెడ్డి

జిల్లాలో పెద్ద చెరువులలో ఒకటైన బీబీపేట్ పెద్ద చెరువు ద్వారా ప్రస్తుత యాసంగి పంట కోసం శుక్రవారం స్థానిక ఎంపీపీ పసులాది బాలమని చెరువు తూములు ఎత్తి నీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ప్రస్తుతం 1800 ఎకరాల సాగుకోసం నీరు అందుబాటులో ఉందని, 1400 ఎకరాలకు నీరు ఇవ్వడానికి సిద్ధమైనట్లు అధికారులు పేర్కొన్నారని అన్నారు. ఇరిగేషన్ అధికారులు, ఇబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

- జిల్లా అనియత విద్య బోధకుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రభుత్వం ప్రకటించే ఉద్యోగాల్లో తమకూ అవకాశం ఇవ్వాలని కోరుతూ అనియత విద్య బోధకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేతిపల్లి సమ్మిరెడ్డి ఇచ్చిన వినతిపత్రాన్ని ముఖ్యమంత్రి పరిశీలించి తమకూ అవకాశం కల్పించాలని కామారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సుమారు 25 సంవత్సరాలుగా అనియత విద్య బోధకులుగా పనిచేశామని, ఇందులో పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసిన వారిమి ఉన్నామని తామంతా అనియత విద్య బోధకులుగా విధులు నిర్వహిస్తూ తమ కుటుంబాలను పోషించుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రకటించే విద్యాశాఖ, ఇతర శాఖలోని రికార్డు అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, లైబ్రరీ, అటెండర్ పోస్టులలో వయోపరిమితి లేకుండా తమకు ఉద్యోగ అవకాశాలు కల్పించి తమ కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

బాధితుడికి పరామర్శ

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని పోసానిపేట గ్రామానికి చెందిన జక్కుల బైరయ్య గురువారం సాయంత్రం కామారెడ్డి నుంచి పోసానిపేట ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా, గుర్తు తెలియని వాహనం ఢీకొని, గాయపడి, కామారెడ్డిలోని అపెక్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బైరయ్యను జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. బైరయ్య ఆరోగ్య పరిస్థితులను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నారెడ్డి రాజిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు రఘుపతిరెడ్డి తదితరులున్నారు.

పంట పొలాలను పరిశీలన

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని తాడ్‌బిలోలి గ్రామంలోని పంట పొలాలను జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్ శుక్రవారం పరిశీలించారు. వరి పంటల వివరాలతో పాటు నీటి అవసరాల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఏడిఏ సంతోష్, మండల వ్యవసాయ అధికారి లక్ష్మీకాంత్‌రెడ్డి, వ్యవసాయ విస్తీర్ణ అధికారి అజయ్, రైతులు గుజ్జుల సాయిరెడ్డి, ఆష్టం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దత్తతపై అవగాహన

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండల కేంద్రంలోని ఘన్‌పూర్ శివారులోని మానవత సదన్‌లో మహిళా అభివృద్ధి సంక్షేమశాఖ, వేర్ ఆర్ ఇండియాస్ చిల్డ్రన్ సంస్థ సంయుక్తంగా దత్తత ప్రక్రియపై ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈశిక్షణ కార్యక్రమానికి కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాకు సంబంధించిన బాలల సంరక్షణ విభాగం, చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూషన్స్ సిబ్బంది హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమ అధికారిని రసూల్ బి హాజరై మాట్లాడుతూ.. చిల్డ్రన్ హోం, అనాథాశ్రమ పిల్లలను ఉంచకుండా పిల్లలు లేని వారు ప్రభుత్వం తరపున దత్తత తీసుకోవాలని సూచించారు. దత్తత ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా జువైనెల్ జస్టిస్ యాక్ట్ ప్రకారం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. దత్తతలో భాగంగా తల్లిదండ్రులు ఆన్లైన్లో సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ ద్వారా అప్లై చేసుకోవాలని కోరారు. బాల సదనాల్లో జిల్లాలోని చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్‌లో తల్లిదండ్రులు లేని పిల్లలు వసతి కల్పించడం, వారిని దత్తత ఏ విధంగా తీసుకురావాలి అనే దానిపై వేర్ ఆర్ ఇండియాస్ చిల్డ్రన్ సంస్థ ప్రోగ్రామ్ ఆఫీసర్ సంతోష్ శిక్షణనిచ్చారు. నిజామాబాద్ కామారెడ్డి జిల్లా బాలల పరిరక్షణ అధికా రులు చైతన్యకుమార్, స్రవంతి, బాల రక్ష భవన్ కో ఆర్డినేటర్ విజయలక్ష్మి, మానవత సదన్ ఇన్చార్జ్ రమేష్ ఉమ్మడి జిల్లాలోని చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్, బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ లైన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బలమైన విప్లవ కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం కోసం ముందడుగు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

పీసీసీ సీపీఐ(ఎంఎల్), సీపీఐ(ఎంఎల్ రివల్యూషనరీ ఇన్సివేటివ్, సీపీఐఎంఎల్) ప్రజాపంథా పార్టీల విలీనం సందర్భంగా 2024 మార్చిలో ఈనెల 3,4,5తేదీల్లో ఖమ్మంలో జరిగే 'ఐక్యతా మహాసభ' జయప్రదంకోసం సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని గాయత్రీ నగర్, వెంకటేశ్వర కళ్యాణ మండపంలో జిల్లా జనరల్ బాడీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి సీపీఐ(ఎంల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ అధ్యక్షత వహించారు. ముఖ్య వక్తగా వచ్చిన సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు మాట్లాడుతూ... భారత విప్లవోద్యమం అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నదన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- సర్పంచ్ గౌరాజీ లలిత రాఘవేందర్

నవతెలంగాణ-రెంజల్

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించేందుకు వికాసి భారత్ సంకల్పయాత్రను ప్రారంభించినట్లు ఎంపీడీవో శంకర్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని నీలా గ్రామంలో సర్పంచ్ గౌరాజీ లలిత రాఘవేందర్ అధ్యక్షతన సంకల్పయాత్రను ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన 17శాఖల అధికారులు ఆయాశాఖల పరిధిలోని పథకాల గురించి వివరించారు. అర్హులైన నిరుపేదలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఇల్లు లేని నిరుపేదలు, ఇంతవరకు గ్యాస్ సిలిండర్ లేని కుటుంబాల వారు తమ ఆధార్ కార్డును అధికారులకు అందజేసి ఉచితంగా వాటిని పొందవచ్చని వారు సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా నిరుపేదలకు ఎంతో మేలు జరుగుతుందని, పథకాల గురించి అధికారులను అడిగి తెలుసుకుని వాటిని సద్వినియోగం చేసుకోవాలని రెంజల్ మండల ఉపాధ్యక్షులు ఖ్యాతం యోగేష్ పేర్కొన్నారు. అనంతరం ప్రభుత్వ పథకాలతో పాటు అధికారులు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ శంకర్, ఎంపీఓ గౌస్‌ఉద్దీన్, ఉప సర్పంచ్ మారా నాగభూషణం, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మేక సంతోష్, ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల రాణి, గ్రామ కార్యదర్శి బి.రాణి, స్థానిక నాయకులు రాఘవేందర్, సాయిలు, కారోబార్ రమేష్, అంగన్వాడి కార్యకర్తలు, ఆశలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జిల్లా బాల్ బ్యాడ్మింటన్ మహిళ శిక్షణ శిబిరం ముగింపు, క్రీడా దుస్తుల వితరణ కార్యక్రమం నిర్వహించినట్టు జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ ప్రధాన కార్యదర్శి బి. శ్యామ్ శుక్రవారం తెలిపారు. ఈనెల 23 నుండి 25 వరకు హిందుస్థాన్ ఏరోనాటికల్ లిమిటెడ్ గ్రౌండ్స్ బాలనగర్ సికింద్రాబాద్ జిల్లాలో జరిగే 69వ రాష్ట్రస్థాయి సీనియర్ మహిళా, పురుషుల బాల్ బ్యాట్మెంటన్ క్రీడా పోటీలకు ఎంపికైన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జట్టుకు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కొనసాగుతున్న శిక్షణ శిబిరానికి ముగింపు కార్యక్రమం నిర్వహించి క్రీడాదుస్తులను వితరణ చేశారు. పాఠశాల ప్రిన్సిపల్ భువనేశ్వరి అధ్యక్షత వహించారు. పట్టణంలోని రాఘవేంద్ర వ్యాయామ విద్య కళాశాల కరస్పాండెంట్ శ్రీకాంత్ తన వంతు సహకారంగా క్రీడాకారినులకు క్రీడా దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సుశ్రుత హాస్పిటల్ డాక్టర్ గణేష్ రెడ్డి, డాక్టర్ మౌనిక విచ్చేసి క్రీడాకారులను పరిచయం చేసుకొని నిజామాబాద్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని క్రీడల ద్వారా శారీరకంగా మానసికంగా అభివృద్ధి చెందుతారని క్రీడలను తమ జీవితంలో ఒక భాగంగా చేసుకొని క్రీడల్లో ముందుండాలని క్రీడాకాలను దేశించి మాట్లాడారు. ఉమ్మడి నిజామాబాద్ బాల్ బ్యాడ్మింటన్ సంఘ ప్రధాన కార్యదర్శి బి.శ్యామ్, వ్యాయామ ఉపాధ్యాయులు సంఘం ఉపాధ్యక్షులు రాజేష్, వైస్ ప్రిన్సిపల్ సుజాత వ్యాయామ ఉపాధ్యాయులు స్వప్న, భాగ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ క్రీడాకారులకు సన్మానం

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఈనెల 18 నుండి 20 వరకు ఖమ్మం జిల్లాలో జరిగిన తెలంగాణ ట్రాన్స్‌కో డిస్కమ్స్ ఇంటర్ సర్కిల్ కబడ్డీ, టెన్నిస్ టోర్నమెంట్లో నిజామాబాద్ జట్టు మంచి ప్రదర్శన కనబరిచారు. కబడ్డీలో తృతీయ స్థానం సాధించినందున, శుక్రవారం టిఎస్పిఎన్పిడిసిఎల్ ఆర్.రవీందర్, విద్యుత్ ప్రగతి భవన్‌లో విద్యుత్ క్రీడాకారులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందు పోటీల్లో నిజామాబాద్ జిల్లాకు పేరు తీసుకుని రావాలని చెప్పారు. కార్యక్రమంలో డిఈ రమేష్, ఎస్ఏఓ రాజశేఖర్, ఏఏఓ గంగారాం, ఏడిఈ టి రాజశేఖర్, జేఏఓ సురేష్, మేనేజర్ రామారావు, కెప్టెన్ ఉత్తమ్ కెప్టెన్, కిషన్, ప్రశాంత్, విజయ్, ఆనంద్, రఘువీర్, ప్రకాష్, చిరంజీవి, మహేష్, అశోక్, దిలీప్, గోపి కృష్ణ, ఎ.గోపి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ



నవతెలంగాణ-భిక్కనూర్

పట్టణంలోని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పురాం రాజమౌళి నిరుపేదలకు, వలస కూలీలు, వృద్ధులకు శుక్రవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోజురోజుకు చలి తీవ్రత ఎక్కువవుతున్నందున నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేసినట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

కోట్లతో రోడ్లు వేయించా

- రోడ్లపై కేజ్‌వీల్స్ తిప్పొద్దు
- ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-వర్ని(రుద్రూర్)

'కోట్ల రూపాయలతో రోడ్లు వేయించాను. కేజ్‌వీల్స్ తిరగడంతో రోడ్లు పాడవుతున్నాయి. దయచేసి రోడ్లపై కేజ్‌వీల్స్ తిప్పవద్దు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోండి.' అని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రుద్రూర్ మండలంలోని రాణంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆంజనేయస్వామి మందిరం ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలలో బాన్సువాడ నియోజకవర్గంలో దేవాలయాలు, సన్నిధానాల నిర్మాణానికి మొత్తం రూ.150 కోట్ల నిధులు మంజూరు చేసినట్టు తెలిపారు. గత ప్రభుత్వ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన రూ.500 కోట్ల ప్రత్యేక నిధులతో నియోజకవర్గంలో ప్రజలు అడిగిన అన్ని పనులను కాదనకుండా చేశానని తెలిపారు. బహుశా బాన్సువాడ నియోజకవర్గంలో జరిగినంత అభివృద్ధి పనులు రాష్ట్రంలో ఎక్కడా జరగలేకపోవచ్చని అన్నారు. వేల కోట్ల రూపాయలతో ప్రతి గ్రామంలో ప్రజలకు అవసరమైన రోడ్లు, విద్యాలయాలు, సామాజిక భవనాలు, తాగునీరు, దేవాలయాలు, మౌళిక వసతులు ఇలా అన్ని కల్పించానని తెలిపారు. ఎన్నికలలో విజయం సాధించినా అనుకున్నంత మెజారిటీ రాలేదని, ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేసినా భారీ మెజారిటీ రాలేదని కొంత బాధ పడ్డానని వివరించారు. ప్రభుత్వం చేసిన సంక్షేమ, అభివృద్ధి పనులను చెడగొట్టవద్దని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సుజాత, వైస్ ఎంపీపీ సాయిలు, సర్పంచ్‌లు గంగామణి, కోర్వ భాగ్య, ఖాదర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి

పలుచోట్ల బడి బయట సర్వే

- బడిబయటి పిల్లల గుర్తింపు

నవతెలంగాణ-లింగంపేట్/ఎల్లారెడ్డి/రామారెడ్డి

మండలంలోని ముంబోజిపేట్ గ్రామంలో శుక్రవారం బడి బయట సర్వే నిర్వహించి ఇద్దరు బడి బయట పిల్లలను గుర్తించినట్టు క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు తెలిపారు. విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బడి బయట పిల్లల సర్వే నిర్వహిస్తున్నట్టు సిఆర్‌పి సత్యనారాయణ తెలిపారు. ముంబోజిపేట్ గ్రామ పరిధిలో ఇటుక బట్టి దగ్గర మహారాష్ట్ర నుంచి వచ్చిన ఇద్దరు బడిపిల్లల్ని గుర్తించినట్లు ఆయన అన్నారు. ఇక్కడ ఆరు నెలల వరకు ఇటుక బట్టి పని మీద వచ్చిన కుటుంబ సభ్యులకు విద్యా ప్రాముఖ్యత తెలియజేస్తూ ఉచిత విద్య మధ్యాహ్న భోజనం, ఉచిత దుస్తులు, ఉచిత పాఠ్యపుస్తకాలు ఇస్తారని ఈ ఇద్దరి పిల్లల్ని స్థానికంగా ఉన్న పాఠశాలకు పంపాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. మండలంలోని వివిధ క్లస్టర్ పరిధిలో బడి బయట సర్వే కొనసాగుతుందన్నారు. సిఆర్పిలు గంగాధర్, విజయ్, సంజీవ్, సంఘగౌడ్, రాజు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి : మండలంలోని మౌలాన్‌ఖేడ్ గ్రామంలో బడి బయట పిల్లల సర్వే నిర్వహించారు. బడి బయటి పిల్లల సర్వేలో భాగంగా మౌలాన్ ఖేడ్ గ్రామంలోని ఇటుక బట్టీల దగ్గర ఆరుగురు బడిబయటి పిల్లలను గుర్తించారు. వీరి తల్లిదండ్రులతో మాట్లాడి స్థానిక పాఠశాలలో చేర్పించారు. కార్యక్రమంలో ఆవాస ప్రాంత పాఠశాల ఉపాధ్యాయుడు ఎం.డి.ముజీబొద్దీన్, సిఆర్‌పి మహేష్ పాల్గొన్నారు.

రామారెడ్డి : చదువుకోకుండా ఇంటివద్దనే ఉంటున్న బడి ఈడు పిల్లలను శుక్రవారం సిఆర్‌పి మహమ్మద్ బడిలో చేర్పించారు. గోకుల్ తాండాకు చెందిన విద్యార్థులు శ్రీనివాస్, ప్రకాష్ ఇరువు ఆర్మూర్, ఉప్పల్వాయి హాస్టల్లో నుంచి వచ్చి తిరిగి వెళ్ళకుండా ఇంటి వద్దనే ఉండటాన్ని, సర్వేలో భాగంగా సిఆర్పి మహమ్మద్ గమనించి పోసానిపేట్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతిలో ప్రధానోపాధ్యాయులు సమక్షంలో చేర్పించినట్లు ఆయన తెలిపారు.



రామారెడ్డి : బడిబయటి పిల్లలను బడిలో చేర్పిస్తున్న సీఆర్‌పీ

ఘనంగా గణిత దినోత్సవం

నవతెలంగాణ-బోధన్/సదాశివనగర్/మాచారెడ్డి

బోధన్ పట్టణంలోని రాకాసిపేట్‌లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జేసీ)లో ఉపాధ్యాయులు శుక్రవారం ఘనంగా గణిత పితామహుడు రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రామానుజన్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు గణిత పోటీ పరీక్ష నిర్వహించారు. ఉర్దూ మీడియం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. గణిత పోటీ పరీక్షలో, క్విజ్ పోటీలో పాల్గొన్న విజేతలకు హెచ్ఎం బాలచంద్రం బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఖైరాన్, సునీత్ కుమార్, శైలేష్, శ్రీనివాస్, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్ : మండల కేంద్రంలో గల మోడల్ స్కూల్లో శుక్రవారం గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ భానుమతి తెలిపారు. రామానుజన్ జయంతి సంద ర్భంగా గణిత దినోత్సవాన్ని పురస్క రించుకొని విద్యార్థులు గణిత మోడల్ ప్రదర్శించారు. క్విజ్ పోటీలను సైతం నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశామన్నారు. జాతీయ మిల్లెట్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు ఫుడ్ ఫేస్టును ప్రదర్శించారు. గణిత ఉపాధ్యాయులు అనితా శర్మ, దశరథ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాచారెడ్డి : మండలంలోని అక్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రామా నుజన్ జయంతి సందర్భంగా విద్యార్థులు తమ ప్రతిభలతో గణిత శాస్త్ర పరికరాలను తయారు చేసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయులు శివప్రసాద్ నాగరాణిని గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిటిసి బట్టలతా రమేష్, నాగరాణి, సుజాత, అనురాధ, ఇమ్రాన్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



మాచారెడ్డిలో..

భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం

- బోధన్ ఆర్డీవో రాజా గౌడ్

నవతెలంగాణ-రెంజల్

భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం చెల్లిస్తామని బోధన్ ఆర్డీవో రాజా గౌడ్ అన్నారు. శుక్రవారం తహసిల్దార్ కార్యాలయాన్ని బోధన్ ఆర్‌డిఓ రాజాగౌడ్ సందర్శించారు. బోధన్ నుంచి భైంసా వరకు నిర్మిస్తున్న రోడ్డు విస్తీర్ణ పనులలో భాగంగా తమ భూములు కోల్పోయిన రైతులతో మాట్లాడారు. ఈ జాతీయ రహదారిలో భూములు కోల్పోయిన 27మంది రైతులు పట్టా పాస్ పుస్తకాలను రెవెన్యూ సిబ్బందితో విచారణ జరిపినట్టు వివరించారు. జాతీయ రహదారుల చట్టం ప్రకారం అన్ని చర్యలు తీసుకుంటున్నామని, భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వారికి నష్టపరిహారం చెల్లిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఆయన వెంట తహసిల్దార్ రామచందర్, జాతీయ రహదారుల అధికారులు, రైతులు పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న ఆర్డీవో

చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి

- ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల రాణి



అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సూపర్‌వైజర్

నవతెలంగాణ-రెంజల్

పౌష్టికాహారాన్ని అందించాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ ప్రమీల రాణి అన్నారు. శుక్రవారం మండలంలోని నీలా, పేపర్‌మిల్లు గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల రాణి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

రికార్డులను పరిశీలించిన ఆమె చిన్నారులకు ప్రతిరోజు పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. తల్లులకు పోషణ అభియాన్, న్యూట్రి గార్డెన్‌పై అవగాహన కల్పించారు. సుకన్య సమృద్ధి యోజన దరఖాస్తులపై అవగాహన కల్పించారు. చిన్నారులకు పోషకాహారంతో పాటు క్రీడల్లో ఆసక్తి చూపించాలని ఆమె సూచించారు. గర్భిణీ, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించడంతోపాటు తమ ఇంటి పెరట్లో ఆకుకూరలు పండించుకోవాలని సూచించారు. ఆమె వెంట అంగన్వాడి టీచర్ పద్మావతి తదితరులున్నారు.